సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం


తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం 16 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 229
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM

## ఉక్రెయిన్ యుద్ధం ఆపితేనే రష్యాతో వాణిజ్యం

**పుతిన్‌తో భేటీకి ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు**

వాషింగ్టన్,ఆగస్ట్15(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కా వేదికగా భేటీ-కానున్నారు. సమావేశం కోసం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే వరకు రష్యాతో

మిగతా 2 లో..



## సుప్రీంకోర్టు, హైకోర్టు రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు

**ఒకదానికొకటి ఎక్కువ కాదు, తక్కువ కాదు**
**సీజేఐ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్15(సాక్ష్యం): మన రాజ్యాంగం ప్రకారం, హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఉన్నతమైనది కాదు, అలా అని తక్కువ కూడా కాదని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. కనుక ఒక న్యాయమూర్తి పదవికి, నిర్దిష్ట వ్యక్తి పేరు

మిగతా 2 లో..

# 2035కల్లా భారత్‌కు 'సుదర్శన చక్ర'

## రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

- మిషన్ సుదర్శన్ చక్ర ప్రకటన
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి ప్రసంగించిన ప్రధాని
- దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు
- అభినందనలు తెలిపిన అమెరికా, రష్యా తదితర దేశాలు





న్యూఢిల్లీ,ఆగస్ట్15(సాక్ష్యం): రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక

మిగతా 2 లో..



# నీటి వాటాల విషయంలో రాజీ లేదు

- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ కోటపైనుంచి సీఎం రేవంత్ ప్రసంగం



**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నామని, సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన అని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని, సన్నబియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న సీఎం రేషన్ షాపులు పేదవాడి ఆకలి తీర్చే భరోసా కేంద్రాలుగా మారాయని తెలిపారు.**

హైదరాబాద్,ఆగస్ట్15(సాక్ష్యం): కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని

మిగతా 3 లో..

## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

- ఆలోచనలో స్పష్టత.. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్15(సాక్ష్యం): సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత

మిగతా 3 లో..

# పెట్టుబడులు పెట్టండి

- పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు
- హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర
- పెట్టుబడుల కోసం తిరుగుతూ..సొంతవారిని వదులుకుంటామా
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్



హైదరాబాద్,ఆగస్ట్15(సాక్ష్యం): ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు– ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ

మిగతా 2 లో..

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

**మరో వందమందికి తీవ్ర గాయాలు**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

శ్రీనగర్,ఆగస్ట్15(సాక్ష్యం): జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు– సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు–

మిగతా 3 లో..

## ప్రైవేటు ఉద్యోగులకు రూ.15వేలు

యువత కోసం కేంద్రం కొత్త పథకం
ఈపీఎఫ్ఓ ఉద్యోగులకు వర్తింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్15(సాక్ష్యం): కొత్తగా ప్రైవేట్ ఉద్యోగంలో చేరిన యువతకు గుడ్‌న్యూస్. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ ప్రైవేటు

మిగతా 3 లో..

## మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

**ఆంధ్రాకు చెందిన తల్లీ కొడుకుల అరెస్ట్**

హైదరాబాద్,ఆగస్ట్15(సాక్ష్యం): డాక్టర్ నమ్రత తరహాలోనే మరో ఆస్పత్రి గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ–కేంద్రాల గుట్టు– రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి,

మిగతా 3 లో..

## ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెంలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,ఆగస్ట్15(సాక్ష్యం): ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. నిర్మాణాలు పూర్తైన ఇళ్లలో ఈ నెలఖారులోగా లబ్ధిదారులకు ప్రవేశాలు చేసేలా గృహనిర్మాణ శాఖ సన్నాహాలు చేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుకొండ మండలం బెండలపాడులో 21వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సరాలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సమాచారం. అనంతరం మిగిలిన చోట్ల స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు పూర్తయిన ఇళ్లను ప్రారంభించడానికి

మిగతా 2 లో..

## దీపావళి కానుకగా జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు

- సామాన్య ప్రజలకు దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం
- సామాన్యులపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తాం
- జీఎస్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఆగస్ట్15(సాక్ష్యం): వస్తు,సేవల పన్ను (జీఎస్టీ)లో కొత్త తరం సంస్కరణలను దేశంలోని సామాన్య ప్రజలకు ఈసారి దీపావళి కానుకగా ఇవ్వబోతున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వెలుగుల పండుగ వచ్చేలోగా రాష్ట్రాలతో చర్చించి జీఎస్టీలో కీలకమైన మార్పులు, చేర్పులు చేస్తామని ఆయన తెలిపారు.

మిగతా 3 లో..

## మరో రెండురోజులపాటు భారీ వర్ష సూచన

**పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ**



హైదరాబాద్,ఆగస్ట్15(సాక్ష్యం): అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రేపు, ఎల్లుండి భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే

మిగతా 2 లో..

## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

**రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్**

హైదరాబాద్,ఆగస్ట్15(సాక్ష్యం): తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న

మిగతా 3 లో..



# సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
శనివారం 16 ఆగస్టు 2025




# సంపాదకీయం

## ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20–25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు–చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు–, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిధిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిధిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021–24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది.ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

# 2035కల్లా భారత్‌కు 'సుదర్శన చక్ర'


వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని



గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు– కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉ ఒడనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు– వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు– ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు– కంపెనీల్లో కొత్తగా చేరే ఉ ద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ. 15వేలు అందించనున్నట్లు– చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు.స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50–60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. ' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు– వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోడీ అన్నారు.

# పెట్టుబడులు పెట్టండి

వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు–బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ– అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ–



అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు– పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## సుప్రీంకోర్టు, హైకోర్టు రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు

సిఫార్సు చేయమని హైకోర్టు కొలీజియంను, సుప్రీంకోర్టు కొలీజియం ఆదేశించలేదని ఆయన స్పష్టం చేశారు.79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ గవాయ్ పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎస్‌సీబీఏ అధ్యక్షుడు వికాస్ సింగ్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులను, హైకోర్టు న్యాయమూర్తుల పదవి కోసం పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. నిజానికి సదరు న్యాయవాదులు హైకోర్టుల్లో ప్రాక్టీస్ చేయకపోయినప్పటికీ, వారిని న్యాయమూర్తుల పదవికి పరిగణించాలని కోరారు.దీనిపై స్పందించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, "ఫలానా వ్యక్తి పేరును న్యాయమూర్తి పదవికి సిఫార్స్ చేయమని హైకోర్టు కొలీజియంను సుప్రీంకోర్టు కొలీజియం ఆదేశించలేదు. ఎందుకంటే, రాజ్యాంగం ప్రకారం, సుప్రీంకోర్టు- హైకోర్టు కంటే ఉన్నతమైన న్యాయస్థానం కాదు. అలా అని తక్కువ కూడా కాదు. అందువల్ల న్యాయమూర్తుల నియామకంపై హైకోర్టు కొలీజియమే మొదటగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. వారు సిఫార్సు చేసిన పేర్లనే మేము పరిగణిస్తాం. అందులో సరైన అర్హత కలిగిన వారి పేర్లను సూచించమని చెబుతాం. వారు అన్నీ పరిశీలించి న్యాయమూర్తి పదవికి అర్హులైన వారి పేర్లను సుప్రీంకోర్టుకు పంపుతారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా , తన హయాంలో సుప్రీంకోర్టు కొలీజియం అభ్యర్థులతో నేరుగా సంభాషించే పద్ధతిని ప్రారంభించారు. అది నిజంగా చాలా మంచి ఫలితాలను ఇచ్చింది. 10-15 నిమిషాలు లేదా అరగంట పాటు అభ్యర్థులతో సంభాషించిన తరువాత, వారిలో న్యాయమూర్తి పదవికి ఎవరు అర్హులో తెలుసుకోవడానికి, వారు సమాజానికి ఎంత మేరకు తోడ్పడతారో అంచనా వేయడానికి వీలవుతుంది" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 1855 నాటి ఝార్ండ్‌లోని సంతాల్ (హుల్) తిరుగుబాటు నుంచి మహారాష్ట్రలోని జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వరకు స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాన్ని సీజేఐ గుర్తు చేసుకున్నారు. మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, బీఆర్ అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ మాటలను ఉటంకించారు. స్వతంత్ర పోరాటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన ప్రజాస్వామ్య సమాజానికి పునాదిగా ఉండే స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం ఆదర్శాలను ప్రోత్సహించడం, రక్షించడం న్యాయవాదులు, న్యాయమూర్తుల బాధ్యత అని సీజేఐ బీర్ గావాయ్ అన్నారు.

## ఉక్రెయిన్ యద్ధం ఆపితేనే రష్యాతో వాణిజ్యం


వ్యాపారాలు చేయబోమని స్పష్టం చేశారు. సమావేశానికి పుతిన్ కొంతమంది రష్యా వ్యాపారులను వెంటతీసుకొస్తున్నట్లు- తెలిసింది. వాళ్లు అమెరికాతో వ్యాపారం చేయాలని భావిస్తున్నారు. ఇది చాలా మంచి విషయం. అయితే, ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికిన తర్వాతే వ్యాపారాల గురించి చర్చలుంటాయి. చర్చలు సాఫీగా సాగనిస్తే తప్పకుండా పురోగతి ఉ ఒటు-ంది. లేదంటే చర్చలు తొందరగా ముగుస్తాయి. మేమిద్దరం చాలాకాలంగా



రాజకీయాల్లో ఉన్నాం. ప్రస్తుతం దేశాధ్యక్షులుగా కొనసాగుతున్నాం. ఈ చర్చల ద్వారా కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తున్నా అని ట్రంప్ అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రస్తుతం మగడాన్‌లో స్థానిక ప్రభుత్వాధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాస్కో నుంచి మగడాన్‌కి 8 గంటలు విమానంలో ప్రయాణించాల్సి ఉంటు-ంది. అక్కడి నుంచి అలాస్కాకు మరో నాలుగు గంటల సమయం పడుతుంది. -టైమ్ జోన్ వల్ల పుతిన్ రెండుసార్లు శుక్రవారంలోనే ఉండనున్నారు. ప్రస్తుతం మగడాన్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటలు అవుతుండగా.. అలాస్కాలో శుక్రవారం ఉదయం 7 గంటలు అవుతోంది. ట్రంప్-పుతిన్ భేటీ-పై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. 'ఇది యుద్ధాన్ని ముగించాల్సిన సమయం. దీనికి అవసరమైన చర్యలను రష్యా చేపడుతుందని భావిస్తున్నాం. అమెరికా మంచి విషయం చెబుతుందని ఆశిస్తున్నాం'అని జెలెన్‌స్కీ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు.

## మరో రెండురోజులపాటు భారీ వర్ష సూచన

అవకాశం ఉందని తెలిపింది. వాతావరణశాఖ ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. నేడు నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లుగా వెల్లడించింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు అల్పపీడనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అతి భారీ వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో కుండపోతగా వర్షం పడింది. ఇక్కడ 20 సెం.మీ నమోదైంది. వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వనపర్తి, సూర్యాపేట, నల్గొండ, ములుగు, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాలు ఉన్నాయనే వాతావరణశాఖ హెచ్చరికలు నేపథ్యంలో అవసరముంటే తప్ప ప్రజలు బయటకు రావొద్దని ఇప్పటికే అధికారులు సూచించారు. అందువల్ల ప్రజలు ఎప్పటికప్పుడు వాతావరణశాఖ, ప్రభుత్వ అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉ ఒడటం తప్పనిసరి.
సూర్యాపేట జిల్లాలో భారీవర్షంతో వరదలు ముంచెత్తి జనజీవనం స్తంభించింది. జిల్లాలో 6.62 సెం.మీ. వర్షపాతం నమోదవడంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. చెరువులు, కుంటలు ఉప్పొంగాయి. అత్యధికంగా మేళ్ల చెరువులో 12.60 సెం.మీ, ఆత్మకూరు(ఎస్) 11.01, పాలకవీడు



10.60, నడిగూడెం 10.13 సెం.మీ. చొప్పున వర్షం కురిసింది. కోదాడ పెద్ద చెరువు అలుగుతో అనంతగిరి, కోదాడ ప్రధాన రహదారి మధ్య రాకపోకలు నిలిచాయి. కోదాడలో పలు కాలనీలు నీట మునిగాయి. మోతె మండలం ఉర్లుగొండ వద్ద పాలేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు జనజీవనం స్తంభించింది. కాలువల నుంచి రోడ్లపైకి వరదనీరు రావడంతో చెరువులను తలపించాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొన్ని కాలనీల్లోకి నీరు చేరడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడ్డారు. ఇటీవలే హైదరాబాద్ నగరంలోని కొన్ని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. హైడ్రా సిబ్బంది, మిగతా విభాగాలను సమన్వయం చేసుకుని అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే హైడ్రా సిబ్బంది పలు ప్రాంతాల్లో పర్యటించి చర్యలు చేపట్టింది. మరోవైపు జీహెచ్ఎంసీ అధికారులు కూడా అప్రమత్తంగా ఉన్నారు.

## ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 44 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 4వేల ఇళ్ల పనులు చివరి దశకు చేరుకున్నాయి. వీటిలో సాధ్యమైనన్ని ఇళ్లను నెలాఖరు లేగా పూర్తి చేసి ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ మినహా మొత్తం 3.68 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయగా అందులో 3.13 లక్షల మంజూరు పత్రాలు జారీ చేశారు. వాటిలో 1.96 లక్షల గ్రౌండింగ్ అయ్యాయి. పునాది దశలో 85వేలు, గోడ దశలో 10వేలు ఉండగా 98,969 (26.85శాతం) ఇళ్లు పురోగతిలో ఉన్నాయి. మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని లబ్ధిదారులకు తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ముఖ్యంగా ఇళ్ల పురోగతి, బిల్లుల మంజూరుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో తెలుసుకునేలా వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయనున్నారు. అందుకు ఈ నెల 9వ తేదీ నుంచి పలు మార్పులు చేస్తూ వచ్చింది. దీని ప్రకారం లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ ఇళ్ల గురించి పూర్తి సమాచారాన్ని ఇంట్లోనే ఉండి తెలుసుకోవచ్చు. ఇంకా ఆ వివరాన్నీ తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో అందుబాటులో ఉ ఒటాయి. దీంతో ఎవ్వరైనా సమాచారాన్ని సులువుగా అర్థం చేసుకోవచ్చు. పలు జిల్లాల్లో నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఇప్పటివరకు మొదటి దశకు సంబంధించి బిల్లులు ఖాతాల్లో జమకాలేదు. దీంతో వారు అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ఆందోళనకు గురవుతున్నారు. ఇందిరమ్మ ఇంటిని రద్దు చేశారా? సాంకేతిక కారణాలతో బిల్లులు నిలిచాయా? అన్న వివరాలు తెలియక అయోమయానికి గురవుతున్నారు. అప్పులు చేసిన ఇళ్లను ప్రారంభించిన వారు ఆవేదనకు గురవుతున్నారు. బిల్లులు రాక, ఇళ్లు పూర్తవ్వక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే లబ్ధిదారులు బ్యాంకు వివరాలు తప్పుగా ఇవ్వడం, ఖాతాలు ఇన్‌యాక్టివ్‌గా ఉండడం వంటి తదితర కారణాలతో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని అధికారులు గుర్తించారు. అందుకే ఇలాంటి విషయాలు లబ్ధిదారులు తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లో మార్పులు చేశారు. లబ్ధిదారులు తమ ఫోన్, ఆధార్, రేషన్ కార్డు, అప్లికేషన్ నంబర్లలో దేనితోనైనా లాగిన్ అయి వివరాలు తెలుసుకోవచ్చు. దీంతో ఇంటి నిర్మాణ బిల్లులు ఎక్కడ పెండింగులో ఉంది? ఏ అధికారి పర్యవేక్షిస్తున్నారు? వంటి వివరాలు ఆన్‌లైన్‌లో సులువుగా తెలిసిపోతుంది. బిల్లు ఏ కారణంతో బిల్లు నిలిచిపోయిందన్న విషయాన్ని లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ తిరగకుండా తాను ఉన్నచోటు నుంచే స్వయంగా తెలుసుకొని లోపాలను సరిదిద్దుకునే అవకాశం కూడా ఉంది.



## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

**మొదటిపేజీ తరువాయి..**

అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.

## దీపావళి కానుకగా జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు

**మొదటిపేజీ తరువాయి..**

సామాన్యులపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గించి, భారీ ఉపశమనాన్ని కలిగించేలా తమ సంస్కరణలు ఉంటాయన్నారు. వీటివల్ల చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలకు, ఎంఎస్ఎంఈలకు భారీ ప్రయోజనం చేకూరుతుందని ప్రధాని పేర్కొన్నారు. శుక్రవారం రోజు భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా చేసిన ప్రసంగంలో మోదీ ఈవివరాలను వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత చాలా నిత్యావసరాలు చౌకధరకు లభిస్తాయని, దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని మోదీ తెలిపారు. అన్ని రంగాల్లోనూ సంస్కరణలు తెస్తున్నామని, ఈవిషయంలో వెనకడుగు వేసేది లేదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఏ నిర్ణయం తీసుకున్నా దేశ హితం కోసమేనన్నారు. విధాన, నిర్మాణాత్మక, ఆర్థిక సంస్కరణల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. మార్పు అవసరమైన ప్రతిచోటా సంస్కరణలకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. వృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థ అట్టడుగున ఉన్న ప్రతీ మానవునికి సహాయకారి అవుతోందని మోదీ చెప్పారు. నగదు బదిలీ పథకం సామాన్య పేదలకు వరంగా మారిందన్నారు. 25 కోట్ల మంది పేదలను దిగువ మధ్యతరగతి స్థాయికి తీసుకొచ్చిందని తెలిపారు. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి సంయుక్త బలం భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధితో భారత యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేస్తోందని చెప్పారు. భారత్ ఆర్థిక క్రమశిక్షణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు ఒక పాఠమన్నారు. భారత్‌లో ద్రవ్యోల్బణం నియంత్రణ, విదేశీ మారక ద్రవ్య నిర్వహణ అత్యంత పటిష్ఠంగా ఉందని మోదీ కొనియాడారు."ఎంతోమంది త్యాగధనుల వల్ల మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఇప్పుడు మనం స్వయం సమృద్ధిని సాధించాలి. ఆ దిశగా పట్టుదలతో నడవాలి. స్వయం సమృద్ధి అనే పదాన్ని మన నరనరాల్లో జీర్ణించుకోవాలి. ఓకల్ ఫర్ లోకల్ అనేది మన నిరంతర నినాదం కావాలి. భారత్‌లో తయారీ వస్తువుల వినియోగం పెరుగుతూనే ఉండాలి. స్వదేశీ అనే పదం బలహీనత కాదు. అది మన బలంగా చాటిచెప్పాలి. నాణ్యత విషయంలో రాజీపడొద్దని వ్యాపారులను అర్థిస్తున్నా. నాణ్యత అనేది మన దేశ బ్రాండ్ కావాలి" అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. జీఎస్టీ మండలి తదుపరి సమావేశం సెప్టెంబరు 9న జరగబోతోంది. ప్రస్తుతం మన దేశంలో 0, 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం జీఎస్టీ శ్లాబ్‌లు ఉన్నాయి. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే లక్ష్యంతో తదుపరిగా పలు కేటగిరీలకు చెందిన వస్తువులు, ఉత్పత్తులు, సేవలపై జీఎస్టీని తగ్గించే దిశగా మోదీ సర్కారు అడుగులు వేసే అవకాశం ఉంది.

## మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

**మొదటిపేజీ తరువాయి..**

ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు– పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ– కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెడ్డుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు– సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చీరలను పంపిణీ చేసిన కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్

సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం)

నాచారం డివిజన్ రాహుల్ గాంధీ నగర్ లో స్వచ్ఛంద సంస్థ స్మైల్ విత్ షైన్




వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ హాజరై స్థానిక బస్తి పిల్లలకు స్వీట్స్ స్టేషనరీ మరియు 75 మంది పేద మహిళలకు చీరలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆహ్వానం మేరకు విచ్చేన కార్పొరేటర్ స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ బస్తి వాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ప్రెసిడెంట్ గ్రేస్, జనరల్ సెక్రటరీ గంగారపు సత్యపాల్, ట్రెజరర్ లాజరస్ అడ్వైజర్ సాంసన్, మేరీ, అడ్వైజర్ గీత, బస్తీ లీడర్స్ లోకేష్ రాంబాబు బస్తివాసులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం):

తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం తార్నాక లో ఘనంగా



స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బాబా అశోక్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషోర్ యాదవ్, సురేష్ లాల్, నూతన్ క్రాంతి,రవి,గణేష్ యాదవ్,హరి తో పాటు నాయకులు శివ కుమార్, చింతల్ కిట్టు,జాకరీ అన్వర్, శేఖర్ గౌడ్,రామ్ లాల్,సురేష్ యాదవ్,సంతోష్ యాదవ్, విశాల్, అనిరుధ్, యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్, సైదులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నీటి వాటాల విషయంలో రాజీలేదు



**మొదటిపేజీ తరువాయి..**

స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి–కై–నా ఇచ్చేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ– పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా



వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు–. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷–లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు–. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు–, వడ్డీలకు 88 వేల 178 కోట్లు– అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

**మొదటిపేజీ తరువాయి..**

ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్య్రం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్య్ర పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శతృవులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్య్రం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ–పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది



నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు



శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు– రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు–బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు–చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం.

అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు– వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ–డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు–సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ–శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు– ఆదా అయ్యింది. ఇటీ–వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు– సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేధించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

**మొదటిపేజీ తరువాయి..**

చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు– భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు.



పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు–కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు– దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు– అధికారులు వెల్లడించారు.

## ప్రైవేటు ఉద్యోగులకు రూ.15వేలు

**మొదటిపేజీ తరువాయి..**

సెక్టార్‌లో కొత్తగా ఉద్యోగాల్లో చేరేవారికోసం కొత్త పథకాన్ని ప్రకటించారు. దాని పేరు 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన'. ఈ పథకం కింద ప్రైవేట్ రంగంలో తొలిసారి ఉద్యోగం పొందిన యువతకు ప్రభుత్వం నేరుగా రూ.15 వేలు అందిస్తుంది. కొత్త ఉద్యోగులను నియమించుకోవడానికి యజమానులకు ఇదొక ప్రోత్సాహకంగా నిలుస్తుంది. 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన' పథకం కింద **2027 జులై 31 వరకు ప్రైవేట్ రంగంలో మొదటిసారి ఉద్యోగం పొందే ఎవరికైనా ప్రభుత్వం రెండు విడతలుగా రూ.15,000 చెల్లిస్తుంది. 2025 ఆగస్టు 1 నుంచి కొత్తగా ఉద్యోగంలో చేరిన ప్రైవేటు ఉద్యోగులు ఈ స్కీమ్ కింద దరఖాస్తు చేసుకోవచ్చు. ఉద్యోగంలో చేరిన 6 నెలల తరువాత సగం డబ్బులు, 12 నెలల తరువాత మిగతా సగం డబ్బులు సదరు ఉద్యోగికి అందిస్తుంది. అదే విధంగా అదనపు ఉద్యోగులను నియమించుకున్న ప్రైవేటు యజమానులకు కూడా ప్రోత్సాహకాలు కేంద్రం అందిస్తుంది. ఈ పథకం కోసం కేంద్రం మొత్తం వ్యయం రూ.99,446 కోట్లను వెచ్చించనుంది. నెలకు రూ.1లక్ష లోపు జీతం పొందే ఉద్యోగులందరూ ఈ స్కీమ్‌కు అర్హులు. ఈ పథకం ద్వారా 3.5 కోట్లకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.మొదటిసారి ఉద్యోగంలో చేరి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్(ఈపీఎఫ్ఓ)లో నమోదు చేసుకున్న ఉద్యోగులకు ఈ పథకం వర్తిస్తుంది. ఉద్యోగి 2025 ఆగస్టు 1 నుంచి 2027 జులై 31 మధ్య ఈపీఎఫ్ఓ నమోదిత సంస్థలో చేరాలి. 2025 ఆగస్టు 1కి ముందు ఈపీఎఫ్ఓ లేదా మినహాయింపు ట్రస్ట్‌లో సభ్యుడిగా ఉండకూడదు. 2025 ఆగస్టు నుంచి లేదా ఆ తర్వాత ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ చేయాలి. ఉద్యోగి నెలవారీ జీతం రూ.లక్ష లేదా అంతకంటే తక్కువ ఉండాలి.**

## 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ రూరల్ ఆగష్టు 15(సాక్ష్యం న్యూస్)

మిర్యాలగూడ బి ఆర్ యస్ పార్టీ కార్యాలయం నందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్బంగా మాజీ యమ్ యల్ ఏ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు



భాస్కర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు , తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ సమరయోధుల పోరాట బలం, అమరవీరుల త్యాగ ఫలం , స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావులను ఈ సందర్బంగా స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు.. వారి ఆశయసాధన కోసం అందరూ పాటుపడాలని తెలిపారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎండి.మోషిన్ అలీ, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్,అన్నబిమోజు నాగార్జున చారి,జొన్నలగడ్డ రంగా రెడ్డి, ఎండి.మగ్దుం పాషా , మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, వార్డు ఇంచార్జ్ లు, అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసి లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మండల బీజేపీ ఉపాధ్యక్షునిగా ఎన్నపల్లి శ్రీకాంత్ రెడ్డి

చౌటుప్పల్ ఆగస్టు 15 (సాక్ష్యం )

చౌటుప్పల్ మండల బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా ఆరేగూడెం గ్రామానికి చెందిన బాజాప నాయకులు ఎన్నపల్లి శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నియామక పత్రాన్ని మండల పార్టీ అధ్యక్షులు కైరంకొండ అశోక్ చేతుల మీదుగా అందజేశారు . ఈ సందర్భంగా ఎన్నపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తన ఎన్నికకు



సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కేంద్రం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుకు వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనత పార్టీ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శాగ చంద్రశేఖర్ రెడ్డి,దూడల బిక్షం, బాతరాజు సాయిలు, ముత్యాల భూపాల్ రెడ్డి,ఊడుగు యాదయ్య, పబ్బతి శేఖర్, యాస అశోక్ రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, మన్నె ప్రతాపరెడ్డి, మునగాల మహిపాల్ రెడ్డి, ఎన్న పల్లి మహేందర్ రెడ్డి, పిసాటి ఉపేందర్ రెడ్డి, బొంగు వెంకటేష్ గౌడ్, మునగాల రాజశేఖర్ రెడ్డి,బద్దం రవీందర్ గౌడ్, మునగాల అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చిట్యాల ఆగస్టు 15(సాక్ష్యం)

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చిట్యాల మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రెవిన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో



కృష్ణా నాయక్,పోలీస్ స్టేషన్ లో సిఐ కైగూరి నాగరాజు, మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ దండు శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి,జెడ్పీ హైస్కూల్ లో హెచ్ ఎం మాధవి లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని, వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని, అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు. మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఎస్సై రవికుమార్,డిప్యూటీ ఎమ్మార్వో విజయ,ఎ ఎంసీ మేనేజర్ జానయ్య,ఆర్ ఐ జానీ షరీఫ్,ఏపీఎం శ్రీలత,అదనపు ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి, సూపరిండెంట్ మనోహర్ పలువురు అధికారులు,ఉపాధ్యాయులు,వివిధ పార్టీలకి చెందిన పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

### సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యకు చెక్
### జర్నలిస్టుల పట్టాల పంపిణీ చేయడంతో సంతోషాన్ని వ్యక్తం చేసిన మిర్యాలగూడ జర్నలిస్టులు

మిర్యాలగూడ డివిజన్, ఆగస్టు 15(సాక్ష్యం న్యూస్):

గత దశాబ్ద కాలంగా జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నెరవేర్చారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో పనిచేసే అర్హులైన 88 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకొని ముందుకు పోతున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మరియు సబ్ కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. జర్నలిస్టులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతిక్షణం సమాజ శ్రేయస్సు కోసం కష్టపడే జర్నలిస్టులకు తప్పక తమ వంతు సాయం చేయాలని ఉద్దేశంతో ఎన్ని సమస్యలు ఉన్నా ఇళ్ల పట్టాలను ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. గతంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఉన్నప్పుడు మాట ఇచ్చాను.... అట్టి మాటను నిలబెట్టుకోవడం కోసమే ఎన్ని సమస్యలు ఉన్న పట్టించుకోకుండా ఈరోజు ఇచ్చిన మాట ప్రకారం పట్టాల పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలతో పాటు జర్నలిస్టులకు కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. తాను ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తినని అన్నారు. మిర్యాలగూడను అందరూ కలిసి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పథంలోకి తీసుకుపోదామన్నారు. ప్లాట్లు అందనివారు ఎలాంటి దిగులు



పడద్దని కొద్ది రోజుల్లోనే మిగిలిన అందరికీ న్యాయం చేస్తామన్నారు. సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల పంపిణీ చేసేందుకు రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా గొప్ప నిర్ణయం తీసుకున్నామని దీనికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పూర్తి సహకారం అందించడంతో పట్టాల పంపిణీ సాధ్యపడిందన్నారు. తాను వచ్చిన సంవత్సరంలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉంది అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ ఈరోజుతో నెరవేరింది అన్నారు. పట్టాల పంపిణీకి ముఖ్యంగా రెవెన్యూ సిబ్బంది సహకారం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది మరియు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జర్నలిస్టులు మహేష్ అయూబ్ హమీద్ వెంకన్న మంద సైదులు నరేందర్ రెడ్డి గద్దల జయరాజ్ నక్క శ్రీనివాస్ అస్లాం బంటు శ్రీనివాస్ బంటు సైదులు కడమంచి నరసింహ వెంకన్న నాజిం సుమన్ నక్క శ్రీనివాస్ రాయించు నగేష్ ధీరవతు శీను నాయక్ పైడి మర్రి శివ వరకాల సురేష్ ఉప్పునూతల మహేష్ రంగా శ్రీనివాస్ కోమ రాజు వెంకన్న నద్ది శివశంకర్ లక్ష్మణ్ మంద శివ దైద రవి జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మెదక్ జిల్లా ప్రతినిది . ( సాక్ష్యం న్యూస్ )15 ఆగస్టు:

79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో లిపాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి డిఆర్ఓ భుజంగరావు, వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బందిలి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు, పురప్రముఖులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, పాత్రికేయులకు నా హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి అధ్వర్యములో రూపొందించ బడిన రాజ్యాంగం మన దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేసింది. మన ఆకాంక్షలను అర్థం చేసుకొని, మన సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య భారతదేశాన్ని రూపొందించుకున్నాం. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగ ధనులందరికి ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన తెలంగాణ వీరులకు జేజేలు పలుకుతు, ఈ పోరాటంలో తమ ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు. మన మెదక్ జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల సమాచారం మీ ముందు ఉంచుతున్నాను. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహాలక్ష్మి: మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 02 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 83 కోట్ల 50 లక్షల రూపాయల లబ్ది చేకూరింది. విద్యుత్ శాఖ గృహజ్యోతి: మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 27 వేల 393 విద్యుత్ వినియోగదారులకు 200



యునిట్ల లోపు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 65 కోట్ల 03 లక్షల సబ్సిడి అందచేసింది. వ్యవసాయ శాఖ రైతు భరోసా: వానాకాలం 2025 సంవత్సరమునకు గాను మొత్తం 2,62,043 రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. రైతు రుణమాఫీ: మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది. వైద్య మరియు ఆరోగ్య శాఖ రాజీవ్ ఆరోగ్యశ్రీ: రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 18 వేల 626 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 49 కోట్ల 71 లక్షల రూపాయలు ఖర్చు చేసింది. జిల్లాలో కొత్త మెడికల్ కాలేజి మరియు నర్సింగ్ కాలేజిలను ప్రారంభించడం జరిగింది. కొత్త మెడికల్ కాలేజి బిల్డింగ్ కొరకు 180 కోట్ల రూపాయలు మరియు నర్సింగ్ కాలేజీ బిల్డింగ్ కొరకు 26 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. పౌర సరఫరా శాఖ: 500 రూపాయలకే వంట గ్యాస్: ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 796 మంది వినియోగదారులకు 4 లక్షల 68 వేల 195 గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 13 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 16 వేల 716 కుటుంబాలకు చౌక ధర దుకాణాల ద్వారా జూన్ 2025 నుండి ఇప్పటి వరకు మూడు నెలలకు సరిపడే 13 వేల 923 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా ఒకే సారి పంపిణి చేయడం □□□□□. □ల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులు మంజురు చేయడం జరిగింది. మరియు కార్డులలో పిల్లలను చేర్చుట తదితర మ్యుటేషన్లు వంటి 34 వేల 730 దరఖాస్తులను విచారణ జరిపి ఆమోదించడం జరిగింది. వీరికి సెప్టెంబర్ 2025 మాసంలో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుంది. యాసంగి 2024-25 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు ధర కల్పించుటకై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 19 వేల 144 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 80 వేల 873 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 740 కోట్ల 42 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది. 14,994 మంది రైతుల నుండి 62,747 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం సేకరించటం జరిగింది. వీరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చొప్పున మొత్తం 31 కోట్ల 37 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో త్వరలోనే జమ చేయడం జరుగుతుంది. విద్యా శాఖ: మెదక్ జిల్లాలోని 74 వేల 265 విద్యార్థులకు రెండు జతల ఏక రూప దుస్తులను మరియు పాఠ్య పుస్తకాలను, వర్కుబుక్లు మరియు నోట్ బుక్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం నుండి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల 32 వేల 773 విద్యార్థులకు కూడా నోట్ బుక్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో మరియు హాస్టల్ లలో డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనం అందిస్తున్నాము. ప్రభుత్వ జూనియర్ కాలేజీల మరమత్తుల కొరకు 3 కోట్ల 26 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. జిల్లాలో కొత్తగా 200 కోట్ల రూపాయలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగింది. గృహ నిర్మాణ శాఖ ఇందిరమ్మ ఇండ్లు : మెదక్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మొదటి విడతలో 456 కోట్ల 25 లక్షల వ్యయంతో 9 వేల 125 ఇండ్లు మంజూరు కాగా ఇందులో అత్యధికమైన ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలలో కలవు మరియు ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటి వరకు 1302 లబ్దిదారులకు 13 కోట్ల 42 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది. రెవిన్యూ శాఖ భూభారతి చట్టం : కొత్త భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలుపరచడానికి ప్రతి రెవిన్యూ గ్రామంలో ప్రజల వద్దకే వెళ్లి రెవిన్యూ సదస్సులు నిర్వహించి 37,817 వేల అర్జీలు సేకరించడం జరిగింది. ఈ అర్జీలను చట్టప్రకారం విచారణ చేసి అతి త్వరలో పరిష్కరించబోతున్నాము. అటవీ శాఖ: జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం 37 లక్షల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటి వరకు 23 లక్షల 24 వేల మొక్కలు నాటడం జరిగింది. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఇందిరా మహిళా శక్తి భవనానికి 5 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగింది. ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా గడచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా 110.53 కోట్ల రూపాయలతో 7758 మహి సభ్యులకు చిన్న తరహ వ్యాపారాలు పెట్టించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడడం. జరిగింది. వడ్డీ లేని రుణాల కింద 10 వేల 574 మహిళ సంఘాలకు 21.69 కోట్ల రూపాయల వడ్డీ రాయితీ మంజూరి చేయడం జరిగింది.

పంచాయతీ రాజ్ శాఖ ఏడుపాయల వనదుర్గ అమ్మవారి పరిసరాల అభివృద్ధి కొరకు 35 కోట్ల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగింది. మెదక్ చర్చి పరిసరాల అభివృద్ధి కొరకు 29 కోట్ల 18 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంబించడం జరిగింది. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మహిళా మరియు శిశు సంక్షేమం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటులు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాదించడం జరిగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను. పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలకు 18 వేల వేతనం పెంచాలి : అంగన్వాడీలకు పెస్ రీడింగ్ పద్ధతిని ఎత్తివేయాలి

నారాయణ ఖేడ్ ఆగష్టు 15 ( సాక్ష్యం న్యూస్ ):

అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లకు ఎస్ రీడింగ్ పద్ధతిని ఇచ్చివేయాలని 18 నాడు జరిగే చలో కలెక్టెడ్ ధర్నా సందర్భంగా సిడిపిఓ గారికి సిఐటియు ఆధ్వర్యంలో వినీత్ పత్రం అందించడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అధికారంలోకి వస్తే అంగన్ వాడి టీచర్ల కి 18 వేలు పెంచుతామని తీర అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడంలేదని అన్నారు



అలాగే ఈ ప్రభుత్వం అంగన్వాడి టీచర్లపై భారం వేస్తూ అనేక పనులు ఫోన్ ద్వారా చేయాలని అలాగే ఫేస్ రీడింగ్'తంబు లాంటి తీసుకురావడం సరైంది కాదని అన్నారు అలాగే ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని విద్య వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు చెల్లించాలని ఆరు సంవత్సరాల లో పిల్లలకు 'ప్రైవేట్ స్కూల్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కాళీ పోస్టులను ఇంటిని భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న గ్యాస్ కూరగాయల బిల్లులు చెల్లించాలని అధ్య భవనంలో కొనసాగుతున్న అంగన్వాడి సెంటర్లకు అధ్యక్షలించాలని డిమాండ్లపై రాష్ట్రవ్యాప్తంగా చలో కలెక్టరేట్ కార్యక్రమం తలపెట్టింది కావున అంగన్వాడీ టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొని సంగారెడ్డిలో 18 తారీకు జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కారం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉతృతం చేస్తామని అన్నారు

## లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చిట్యాల ఆగస్టు 15(సాక్ష్యం)

చిట్యాల పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చైర్మన్ పాటి దివాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసి మనకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని సాధించిన వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. లారీ



అసోసియేషన్ కోసం నిరంతరం కృషి చేస్తూ మరింత అభివృద్ధి చేస్తానని అందరి సలహాలు సూచనలు,సహకారంతో ముందుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు పాటి నర్సిరెడ్డి,చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జగిని బిక్షం రెడ్డి,ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి గణేష్, కోశాధికారి జంగయ్య, ఉపాధ్యక్షులు కంచర్ల యాదయ్య, మాజీ అధ్యక్షులు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పోకల దేవదాస్,జడల చిన్న మల్లయ్య,మారగోని ఆంజనేయులు గౌడ్,జిట్టా నగేష్, బెల్లి సత్తయ్య, చెరుకుపల్లి శ్రీశైలం,మెట్టు మనోహర్, లారీ ఓనర్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఓ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

కోదాడ ఆగస్టు 15 (సాక్ష్యం)

పట్టణంలోని ఐ వి ఓ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐవో డిస్ట్రిక్ట్





ప్రెసిడెంట్ అండ్ స్టేట్ కో. ఆర్డినేటర్ అండ్ ఐవో నేషనల్ పిల్లర్ మెంబర్ డా జి మధుసూదన్ రావు(అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికిఇంటిగ్రేటెడ్ వెటర్నర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్. వెటరన్ డా చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.100 అడుగుల జాతీయ జెండా కు కృషి చేసిన పలువురికి సన్మానించి, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో , యూత్ వింగ్ ప్యాట్రాన్ ప్రగతి నాగేశ్వరరావు, ఉమెన్ వింగ్ గౌరవ అధ్యక్షురాలు సామినేని ప్రమీల, సత్యమేవ జయతే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాదెండ్ల బాలకృష్ణ, యూత్ వింగ్ ప్రెసిడెంట్ సైతాన్ సింగ్ రాజ్ పురోహిత్, యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ గోవింద్, నవీన్, కంట నాగార్జున, వీరా రెడ్డి , పైడిమర్రి వెంకట నారాయణ , వెటర్న్ ప్రసన్న కుమార్ , గజగంటి గోపీనాథ్ , శ్రీకాంత్ , నూక పొంగు వినోద్ , ఐవిఓ సభ్యులు రైతులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి దేశ క్షేమము కొరకు క్రైస్తవుల సమాధుల స్థలము కొరకు ప్రత్యేక మహా స్తుతియాగం కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు పాస్టర్ యేసయ్య

కోదాడ అదృష్ట 15 (సాక్ష్యం)

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా స్తుతియాగం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు . అసోసియేషన్ కోదాడ





నియోజకవర్గ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మన దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేశము స్వస్థత కలిగి వ్యాదులు విస్తరించకుండా, దేశంలో ఉగ్ర కుట్రలు, కరువు కాటకాలు లేకుండా, సమస్త ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, దేశాన్ని పాలించే నాయకులు, అధికారులు, దేశానికి దేశ అభివృద్ధికి వెన్నుముకైన రైతులు, పారిశ్రామికవేత్తలు, సైంటిస్టులు, వైద్యులు, మొదలగు రాష్ట్ర దేశ ప్రభుత్వ యంత్రాంగము కొరకు, క్రైస్తవ సంఘాలు ప్రత్యేకంగా ప్రార్థనలు చేస్తూ దేవదేవునికి స్తుతియాగము చేయాలని, అలాగే ప్రత్యేకంగా క్రైస్తవుల కొరకు సమాధుల స్థలం కొరకు కూడా ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారని ఆయన తెలిపారు. కావున రేపు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ క్షేమం కోసం ప్రార్థించే ప్రార్థన యోధులు కోదాడ బాప్టిస్ట్ చర్చి ఆవరణములో ప్రత్యేక ప్రార్థనలు (యాగం) చేయుటకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమానికి క్రైస్తవ పెద్దలు నాయకులు విశ్వాసులు అనేకమంది క్రైస్తవ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలయానికి హుండీ బహుకరణ

సాక్ష్యం న్యూస్ హైదరాబాద్:

భక్తులకు తెలియజేయునది దేవాలయములో



జరుగుతున్న అభివృద్ధి చూసి, దేవస్థాన కమిటి ప్రకటనకు స్పందించి ఆలయ అభివృద్ధిలో నేను కూడా భాగస్వామిని అంటూ ముందుకు వచ్చి వారి తల్లి పేరు మీద శ్రీ అందోజు ఆంజనేయులు సతీమణి కీర్తిశేషులు అందోజు పిచ్చమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అందోజు సత్యనారాయణచారి , అరుణ, అందోజు కృష్ణమాచారి ఆంధ్రజ్యోతి, అసిస్టెంట్ మేనేజర్ రాజేశ్వరి కుర్మపల్లి బ్రహ్మం గుడికి, 35 వేల రూపాయలతో ప్రత్యేకంగా తయారు చేయించిన హుండీ గుడికి అందించి



పూజలు చేయించి తర్వాత ఆలయ చైర్మన్ డాక్టర్ ముంజంపల్లి విద్యాధరా చారి కి తాళం చెవులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ బొడ్డు శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. కృష్ణమాచారికి వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని కోరుకుంతునని అన్నారు.

## కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన వాయుసేన సర్జంట్ రవి ప్రసాద్ సతీమణిని ఘనంగా సత్కరించిన వాయుసేన అధికారులు

సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం):

1999 కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన కార్గిల్ సైనికులకి మేమున్నామంటూ కార్గిల్ నుండి 540 మంది వీరమరణం పొందిన వారిలో మల్లాపూరు కు చెందిన సర్జంట్ పీవీఎన్ రవిప్రసాద్(వాయు సేన) సతీమణి కుటుంబాన్ని ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు ఆమెను ఘనంగా సత్కరించారు. కార్గిల్‌లోని 8 మౌంటెన్ హెడ్‌క్వార్టర్స్‌కి చెందిన ప్రతినిధులు వచ్చి, రవిప్రసాద్ కుటుంబానికి ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు. అనంతరం రవిప్రసాద్ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుబేదార్ మారుతి, హావల్దార్ రమేష్ రెడ్డి, జి.మారుతి మాట్లాడుతూ ఫరెవర్ ఇన్ ఆపరేషన్స్" అనే మారుపేరుతో పిలువబడే 8 మౌంటైన్ డివిజన్, యుద్ధం మరియు శాంతి సమయంలో ప్రతి సవాలుతో కూడిన పనిని విజయవంతంగా నిర్వర్తించడం ద్వారా దేశాన్ని గర్వించేలా చేసిందన్నారు. కార్గిల్ యుద్ధంలో అమరవీరులైన అధికారులు, సర్దార్ సాహిబన్, సైనికుల త్యాగం, ధైర్యానికి నివాళులు అర్పించడంలో 8 మౌంటైన్ డివిజన్ ఎల్లప్పుడూ గర్వంగా భావిస్తుందన్నారు. ఈ క్రమంలో, గత



సంవత్సరం రజతోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, 2025 సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా, వ్యక్తి జ్ఞాపకార్థం, గౌరవార్థం 8 మౌంటైన్ డివిజన్ నుంచి అమరవీరుల ఇంటికి బహుమతిని పంపించడం జరిగిందన్నారు. ఇది వారి ధైర్యం, త్యాగానికి చిహ్నం. అలాగే జ్ఞాపకాలను మీతో సజీవంగా ఉంచాలని మేము కోరుకుంతున్నామని తెలిపారు.దేశం కోసం తమ కుటుంబ%శీ% త్యాగం చేసిన మీకు, మీ కుటుంబానికి మేము ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. మీ ప్రియమైన వ్యక్తి జ్ఞాపకార్థం మేము ఎల్లప్పుడూ మీతో నిలుస్తాము. వారి శౌర్యం, ధైర్యం మరియు త్యాగాల వారసత్వాన్ని రాబోయే తరాలకు ముందుకు తీసుకెళ్లడం కూడా మేము కొనసాగిస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు జగదీష్ తదితరులు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో జాతీయ పతాక ఆవిష్కరణలు చేసిన ఎమ్మెల్యే

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా
ఆగస్టు 15 (సాక్షి న్యూస్)

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పలు ప్రదేశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు, మహానుభావులు చేసిన పోరాట ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని , యువత సంకల్పం చేస్తే ఏదైనా సాధించవచ్చునని, భారతదేశం ఎన్నో రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువతకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయని, భారతదేశం అందించిన గొప్ప విద్యాసంస్థలు, అవకాశాలను వినియోగించుకొని, బాధ్యతగల పౌరులుగా సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, బిన్నత్వంలో ఏకత్వం పాటిస్తూ ప్రేమ, అనురాగాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద సంకెళ్లు తెంచుకొని స్వేచ్ఛ సాధించిన చారిత్రాత్మకమైన రోజని, ఈ సందర్భంగా



స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

భారతీయులుగా పుట్టినందుకు గర్వించాలి, మహిళలను గౌరవించాలి, మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాలలో అల్వాల్ మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, లయోలా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. బి. బాబు, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావుల అంజయ్య, బద్ధం పరుశురాం రెడ్డి, జీకే హనుమంతరావు,జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అమీనుద్దీన్, కరంచంద్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, చిందం శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, శివ గౌడ్, సాయి గౌడ్, శరణగిరి, మోసిన్, యాదగిరి గౌడ్, శోభ, వాసు, అరుణ్, లియో, లియోనార్డ్, తదితరులు, స్థానిక ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఫలాలు సామాజిక న్యాయం కోసమేబిచైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,
ఆగస్టు 15 (సాక్ష్యం న్యూస్):

ప్రజాస్వామ్యం వస్తే ప్రజలకు మేలు



జరుగుతుందని ఎందరో మహానుభావులు తమ ధన, మాన ప్రాణాలను త్యాగం చేసి ప్రజలచేత ,ప్రజల కొరకు, ప్రజలనే పాలకులుగా ఎన్నుకొని ఈ సమాజంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర అన్ని రకాల అవకాశాలను అభివృద్ధి ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అందించుట ద్వారా ఈ దేశంలో సామాజిక న్యాయం సాధించడం కోసం దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేశారు .కానీ ఈ 79 సంవత్సరాల మన ప్రజాస్వామ్యం ప్రజల యొక్క కూడు, గుడ్డ గూడు లాంటి కనీసపు సమస్యలను పరిష్కరించకపోగా పేదవారు మరింత పేదవారిగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారిపోతున్నది.

ప్రతినిత్యం ప్రజలకు ప్రజాస్వామ్యం మీద అసంతృప్తి రగిలిపోతున్నది. ఇది భవిష్యత్తు భారతదేశానికి పెద్ద ప్రమాదంగా మారే పరిస్థితిలు కనిపిస్తున్నాయని జాతీయ అవార్డు గ్రహీత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శుక్రవారం నాడు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రామచంద్రపురం లో గల దైవ కృప అనాధాశ్రమంలో అధ్యక్షులు లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ దేశం ఒక ఆదర్శవంతమైన దేశంగా నిలవడానికి సామాజిక న్యాయం కోసం ఎన్నో ఆశలతో, ఆశయాలతో మన పూర్వీకులు సంపాదించి పెట్టిన మన ప్రజాస్వామ్య స్వాతంత్ర భారతం కలకాలం నిలవడానికి, చైతన్యవంతమైన ఆలోచన చేయవలసి యున్నది. ఈ ఆశయాలను సాధించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొంతమేర పని చేస్తున్నప్పటికీ, ఇంకా కఠిన నిర్ణయాలతో పూరోభి అభివృద్ధిని సాధించాల్సిన అవసరము ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ మానస దేవి మహా క్షేత్రానికి శుక్రవారం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రీజనల్ ఆఫీస్ రామ్ నగర్ హనుమకొండ రీజనల్ మేనేజర్ కరీంనగర్ శాఖ ద్వారా ఈ హుండీ డొనేషన్ చేయడం జరిగింది. దీనిలో కరీంనగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ హారిక అసిస్టెంట్ మేనేజర్ సతీష్ బ్యాంక్ సిబ్బంది మానస దేవి ట్రస్ట్ చైర్మన్ చంద్రారెడ్డి సభ్యులు ప్రధాన అర్చకులు అమర్నాథ్ శర్మ భక్తులందరూ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బోనాల పండుగ ప్రారంభం

సాక్ష్యం న్యూస్ హైదరాబాద్:

చింతపల్లి మండలం అంగడి కుర్మాపల్లి గ్రామంలో శ్రీ మహమ్మారి కాళికాదేవి బోనాల పండుగ నిన్న బింద సేవ తో






ప్రారంభం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారికి హారాగింపు సేవలు తర్వాత మామిడి తోరణాల అలంకరణ చేయడం జరిగింది విశ్వబ్రాహ్మణులు ప్రముఖులతో పెళ్లి కానీ మగపిల్లలతో వారికి అలంకరణ చేసి బావి దగ్గరికి వెళ్లి ఇత్తడి బిందెలతో బావి జలాలను మోసుకొని వచ్చి ఆ జలాలతో అమ్మవారికి సంప్రోక్షణ చేసి పండుగను ప్రారంభించడం జరిగింది ఇట్టి పండుగ ఐదు రోజులపాటు జరుగుతుంది ముఖ్య ఘట్టం ఆదివారం రోజున సాయంత్రం ప్రతి ఇంటి నుండి బోనాలు బయలుదేరి ఊరు మొత్తం తిరిగి అమ్మవారికి బోనాలను సమర్పించడం జరుగుతుంది అమ్మవారికి కుంభం పోసిన ప్రసాదాలను మరియు అన్నదానం వితరణ చేయబడుతుంది ఆ మరుసటి రోజు అమ్మవారి ఉత్సవమూర్తులను ప్రతి ఇంటికి వెళ్తూ ఊరేగింపు జరుగుతుంది తదుపరి పండుగ తీర్థప్రసాదాలతో ముగిస్తుంది ఇట్టి కార్యక్రమం వివరాలను ఆలయ చైర్మన్ డాక్టర్ ముంజంపల్లి విద్యాధరచారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దార్ల జంగయ్య గిన్నెల మల్లయ్య ఆదిమూలం మహేష్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: ఆగస్టు 15

జనగామ జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు సంఘ అధ్యక్షులు



దీగోజు సాంబాచారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించినారు తెలంగాణ సాధించుకుంటే మన బతుకులు మారుతాయనే ఆలోచనతో ఆత్మ బలిదానం చేసుకున్న తన ఆత్మకు శాంతి చేకూరాలంటే విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని రంగాలలో ఆదుకోవాలని అప్పుడే తన ఆత్మకు శాంతి కలుగుతుందని ప్రభుత్వము ఉచిత పథకాలను తగ్గించి అర్హత కలిగిన ప్రతి పేదవాడికి విద్యా వైద్యం ఉచితంగా అందిస్తే సరిపోతుందని అనవసరమైన ఉచిత పథకాలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిద్ధిరాములు కోశాధికారి సాతెల్లి రాజు యూత్ అధ్యక్షులు సరబోజు రాజు మరియు చెల్లోజు నవీన్ సుత్తోజు వీరాచారి కాసోజు సంతోష్ మద్దోజు గంగాభవాని సంబోజు బ్రహ్మచారి బండ్ల మల్లేశం సిద్దోజు రమేష్ మొదలగు కార్యకర్తలు పాల్గొని శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలను అంగరంగ మహా వైభవంగా నిర్వహించినారు.

## అన్ని రంగాల్లో కర్నూలును అగ్రగామిగా నిలుపుతా

### పరిశ్రమలు పెట్టేందుకు అనేక సంస్థలు రాక
### పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగరవేసిన భరత్

కర్నూలు,ఆగస్ట్15(సాక్ష్యం): కర్నూలు జిల్లాను అగ్రగామిగా అన్ని రంగాల్లో నిలిపేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. జిల్లాలో గతంలో ఆగిపోయిన ఆర్డీఎస్ వేదవతి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల అనుమతులు జారీ చేసింది అన్నారు. త్వరలోనే ప్రాజెక్టు పనులను కూడా చేపడతామని పేర్కొన్నారు. ఓర్వకల్ పారిశ్రామికవాడలో రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఇక్కడ పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం కర్నూల్ నగరంలోని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి టీజీ భరత్ జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీ- ల్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పాల్గొన్నారు. తొలుత మంత్రి టీజీ భరత్ పరేడ్ మైదానంలో ఏర్పాటు-చేసిన జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలని నెరవేరుస్తూ రాష్ట్ర మహిళలకు ఉచిత బస సౌకర్యం కల్పిస్తూ, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏడాదికి 15 శాతం వృద్ధి సాధన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ ఎ÷-లాన్ ను రూపొందించిందన్నారు. పెన్షన్ పొందుతూ భర్త మరణించిన 3 వేల 502 మంది వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేశామన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో రూ.285 కోట్లు- పెట్టు-బడితో సిగాచీ ఇండస్ట్రీస్, రూ.1,286 కోట్లు- పెట్టు-బడితో ప్యూర్ ఎనర్జీ, రూ.1,622 కోట్ల పెట్టు-బడితో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ కంపెనీల ఏర్పాటు-కు వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. అలాగే రూ.7,000 కోట్లు- పెట్టుబడితో డ్రోన్ కార్పొరేషన్, రూ.7,000 కోట్ల పెట్టు-బడితో అగస్త్య సోలార్, రూ.1,000 కోట్లు- పెట్టు-బడితో ఈ-మొబిలిటీ- బ్యాటరీ కంపెనీ, రూ.1,057.92 కోట్లు- పెట్టుబడితో సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, రూ.1,500 కోట్లు- పెట్టు-బడితో సిగాచి ఇండస్ట్రీ కంపెనీలు త్వరలో ఏర్పాటు- కానున్నాయన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా చేసేందుకు రూ.428 కోట్లతో పైప్ లైన్ నిర్మాణం జరుగుతోందన్నారు. 60 కి.మీ పొడవుతో దూపాడు బేతంచర్ల రైల్వే లైన్ ఏర్పాటు-కు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువను 3850 క్యూసెక్కుల సామర్థ్యానికి వెడల్పు చేసేందుకు వంద రోజుల్లో విస్తరణ పనులను పూర్తి చేసి నీటిని విడుదల చేశామన్నారు. 12 పంపులతో 3850 క్యూసెక్కుల నీటిని తీసుకోవడానికి వీలు కలిగిందన్నారు. జిల్లాలోని 1411 ప్రభుత్వ పాఠశాలలకు కాంపోనెంట్ గ్రాంట్ కింద రూ. 3.10 కోట్లు-, 137 స్కూల్ కాంప్లెక్స్ లకు రూ.39.32 లక్షల గ్రాంట్ మంజూరు అయ్యిందన్నారు. కొత్తగా 12 కెజిబివి పాఠశాలలను ఏర్పాటు- చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం కింద మొదటి విడతలో జిల్లాలో 2,73,452 మంది రైతులకు రూ.183 కోట్లు- జమ చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ నిధులతో రూ.9.41 కోట్లతో 4225 ఫారంపాండ్లు, రూ.11.69 కోట్లతో 963 గోకులంలు, 400 పశువుల తొట్లు- నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. చిన్న,సన్న కారు రైతులకు ఆదాయం పెంపొందించేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో 5 వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టమన్నారు. గృహ నిర్మాణం కింద ఎస్సీ, బీసీ ఇళ్ల నిర్మాణ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు చొప్పున అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7.90 కోట్లు- మంజూరు చేసిందన్నారు. బీసీ సంక్షేమంలో భాగంగా రూ.86 లక్షలతో 26 బిసి వసతి గృహాలలో 100 శాతం మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం మండల కేంద్రాల్లో కొత్తగా మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలను ఏర్పాటు- చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో 3.62 లక్షల మంది పిల్లలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం రూ.60 కోట్లతో ఐపి బ్లాక్ నిర్మాణం జరుగుతున్నాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.క్యాష్ ప్రైజ్ లో భాగంగా -ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలు వారికి మొదటి ప్రైజ్ కింద 25 వేల రూపాయలు, కెజిబివి, కృష్ణగిరి కి రెండవ ప్రైజ్ కింద 20 వేల రూపాయలు, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి 3 వ ప్రైజ్ కింద 15 వేల రూపాయలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, దిన్నెదేవరపాడు కి 4 వ ప్రైజ్ కింద 10 వేల రూపాయల చెక్కును విద్యార్థులకు మంత్రి టీజీ భరత్ అందజేశారు.. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిని ప్రదర్శించిన శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న విజయనగరం

విజయనగరం,ఆగస్ట్15(సాక్ష్యం): జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి శ్రీనివాస్ తమ స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో పేర్కొన్నారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను, తద్వారా ఒనగూరే ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ రోజు నుంచే స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు 74 శాతం పూర్తి అయ్యాయని చెప్పారు. విజయనగరంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్పి వకుల్ జిందాల్, జెసి ఎస్.సేతు మాధవన్ స్వాగతం పలికారు. మంత్రి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ పెరేడ్‌ను పరిశీలించారు. శాంతి కపోతాలను ఎగురవేశారు. సాయుధ దళాలనుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా ప్రజలకు తమ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని వినిపించారు. పోలీసుల కవాతును, డాగ్‌షో ను తిలకించారు. వేడుకలకు హాజరైన ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్‌సి గాదె శ్రీనివాసుల నాయుడు, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు, డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, తూర్పుకాపు ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి తదితర ప్రముఖులను పరిచయం చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శనలను, అగ్నిమాపక శాఖ విన్యాసాలను తిలకించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అందిస్తున్న జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు- చేసిన స్టాల్స్‌ను సందర్శించి, ఉపకరణాలను పంపిణీ చేశారు. అన్న క్యాంటీ-న్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామన్నారు. ప్రతి ఇంటికీ ఒక ఎంటర్‌ప్రెన్యువర్ రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు- చేసి, పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధికి, ఉద్యోగ కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా మన సాయుధ దళాల సత్తాను నిరూపించామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాన్ని, మన జిల్లా ప్రముఖుల ఖ్యాతిని ఈ సందర్భంగా కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ అలరించాయి. ముందుగా ప్రదర్శించిన పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టు-కున్నాయి. విజయనగరం కెజిబివి, జామి కెజిబివి, ఫోర్ట్ సిటీ- స్కూల్, చీపురుపల్లి బాలసదన్, వియ్యంపేట డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కొత్తవలస జెడ్‌పి పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు.

# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

**ఎపికి పెట్టుబడుల వెల్లువ**

**గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం**

**గత ప్రభుత్వం ఎపి బ్రాండ్‌ను నాశనం చేసింది**

**పదిలక్షల కోట్ల అప్పులతో ఎపిని దివాళా తీయించింది**

**రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం' తీసుకొచ్చాం.**

**47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం**

**40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్**

**గిరిజన గూడాలకు వేయికోట్లతో రోడ్ల అభివృద్ధి**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు**



విజయవాడ,ఆగస్ట్15(సాక్ష్యం): గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. తవ్వినకొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వకీరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థం ఇచ్చాం. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' తీసుకొచ్చాం. రూ.10 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. దీని ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటివరకు 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. ఆడబిడ్డలకు 'స్త్రీశక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెడుతున్నాం. మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ -టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీ-న్లు తిరిగి తెరిచాం. 204 అన్న క్యాంటీ-న్లలో 5.16 కోట్ల మందికి రూ.5కే కడుపు నింపుతున్నాం. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు- అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. అడవితల్లి బాటలో' ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని నిర్ణయించాం. గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరవు నుంచి బయటపడేసే వెలుగొండకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై నాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం అన్నారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు 9 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టు-బడులను ఆమోదించాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టు-బడులకు ముందుకొచ్చాయి. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టు-కుని మద్యం పాలసీ రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌర సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ' అని చంద్రబాబు తెలిపారు. ఇక, 2024లో ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు.. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు... సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం.. 5 సంతకాలతో ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజునే ప్రజా సేవలో ఉన్నాం.. సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం అన్నారు సీఎం చంద్రబాబు.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గిస్తే మేం తిరిగి 34 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నాం. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, బీసీల ఇళ్లపై 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు-కు రూ.98,000 సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు- కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పినట్లు- కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి 259 కోట్లు- అందించాం.. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్ కి నెలకు 200 యూనిట్లు-, పవర్లూమ్స్ 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ 5 శాతం రీయింబర్స్మెంట్ ఇస్తున్నాం. నేతన్న భరోసా కింద చేనేత కుటు-ంబానికి ఏడాదికి రూ.25 వేలు సాయంగా ఇస్తాం. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 10 శాతం కేటాయిస్తాం. కురబలకు, యాదవులకు సబ్సిడీలో గొర్రెలు, మేకలు, పశువులు అందించి ఉపాధి కల్పిస్తాం. ఆర్థికంగా వెనుకబడిన ఎంబీసీలకు, అన్ని వర్గాల బీసీలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి ఆర్థికంగా పైకి తెస్తాం. ఎస్సీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం అన్నారు చంద్రబాబు..

గత ప్రభుత్వంలో వేధింపులకు గురైన ఎస్సీ వర్గానికి అండగా నిలిచాం.. వారి హక్కులు కాపాడుతూ... వారి నిధులు వారికే ఖర్చు చేస్తున్నాం. ఎస్సీల సంక్షేమం కోసం గత బడ్జెట్లో రూ.20,281 కోట్లు- కేటాయించాం అన్నారు చంద్రబాబు.. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా... ఏ వర్గాన్ని నొప్పించకుండా ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు- చేసి విద్యుత్ ఇస్తాం. ఆదాయ మార్గాన్ని చూపిస్తాం అన్నారు.. ఇక, ఆశావర్కర్ల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాం. 43 వేల మంది ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ- గరిష్టంగా రూ.1.50 లక్షలు పొందేలా చేశాం.. చౌక దుకాణాల ద్వారా ఎప్పుడు కావాలన్నా రేషన్ సరుకుల్ని తీసుకునే వీలు కల్పించాం. ఃఉ÷ఖ వాహనాల రద్దుతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేశాం. 18 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ప్రతీ నెలా 26వ తేదీ నుండి రేషన్ ఇంటి వద్ద అందిస్తున్నాం. 2029 నాటికి అందరికీ సొంతిల్లు కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు-, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం ఉచితంగా ఇస్తాం.. పూర్తయిన 3 లక్షల ఇళ్లు త్వరలో లబ్దిదారులకు అందిస్తాం. మరో 6 లక్ష ఇళ్లను వచ్చే ఏడాది మార్చి నాటికి లబ్దిదారులకు అప్పగిస్తాం. వ్యవసాయంలో సాగు ఖర్చు తగ్గాలి... రైతుల ఆదాయం పెరగాలి ఆ సంకల్పంతో పనిచేస్తున్నాం అన్నారు.. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణం.

డిమాండ్ ఉన్న పంటల సాగు జరగాలి. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి... ప్రకృతి సాగు దిశగా రైతు అడుగెయ్యాలని సూచించారు చంద్రబాబు. ఆర్గానిక్ ఉత్పత్తులతో ఆరోగ్యం కాపాడుకుందాం. ప్రపంచ మార్కెట్లకు ఆర్గానిక్ పంటలను ఎగుమతి చేసి ఆర్థికంగా బలపడదాం.. ఆర్థికంగా కష్టాలున్నా రైతును బలోపేతం చేసేందుకు 'అన్నదాత సుఖీభా పీఎం కిసాన్' ప్రారంభించాం. ధాన్యం కొనుగోలు చేసి రూ.13,584 రైతులకు 24 గంటల్లోనే చెల్లించాం. గత ప్రభుత్వం నిలిపేసిన డ్రిప్ సబ్సిడీలు, యాంత్రీకరణ సబ్సిడీలు ఈ ప్రారంభించాం.

సాగులో సాంకేతికతను తీసుకువచ్చాం. ఖర్చు తగ్గేలా డ్రోన్ -టె-క్నాలజీ, శాటిలైట్ సేవలను వ్యవసాయ వినియోగిస్తున్నాం. అవేర్ ద్వారా వాతావరణ పరిస్థితులపై రైతులను అప్ర చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు- సంపన్నులను కూడా భాగస్వాములు చేయడం ద్వారా పేదరికాన్ని పోగొట్టాలనే ఆశయంతో పనిచేస్తున్నాం. ఇందుకోసం పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ కార్యక్రమాన్ని చేపట్టాం అని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మహిళలను సోషల్ మీడియాలో వేధించేవారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు సీఎం. రేషన్ బియ్యం రిసైక్లింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేశామన్నారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్

**హామీలన్నీ అమలు చేస్తున్నాం**

**అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు**

**ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు**

**స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సిఎం చంద్రబాబు**

విజయవాడ,ఆగస్ట్15(సాక్ష్యం): 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు



త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాల్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం..పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటు-ంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు-వంటి కుటు-ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది.

అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు- జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ- ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఎగువ నుంచి వరదను,బురదను భరిస్తున్నాం

### అదే వృధానీటిని వాడుకుంటే తప్పేంటి
### రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం
### బనకచర్లతో ఎవరికీ నష్టం లేదన్న చంద్రబాబు

విజయవాడ,ఆగస్ట్15(సాక్ష్యం): పంద్రాగస్టు వేడుకల్లో బనకచర్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. బనకచర్లపై ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని.. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వాడుకుంటాం అని అన్నారు. విజయవాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోమాట్లాడుత..ఎగువ రాష్ట్రాల వరద నీటితో నష్టాలనూ భరిస్తున్నామని.. అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరమేంటి? అని పరోక్షంగా తెలంగాణ సర్కార్‌కు ప్రశ్నను సంధించారు. వరదను భరించాలి కానీ ఆ నీటిని వాడుకోవద్దా? అని నిలదీశారు. కాగా రాయలసీమను నీటితో సశ్యశామలంగా చేసేందుకు బనకచర్ల ప్రాజెక్ట్ ను నిర్మిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే దీనికి తెలంగాణ సర్కార్ నో చెప్పడంతో వివాదం రాజుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తూనే ఉంది.. అయితే, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. బనకచర్లతో ఎవరికీ నష్టం జరగదు.. గోదావరి వృథా జలాలతో రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం.. బనకచర్ల ద్వారా గోదావరి వృథా జలాలు రాయలసీమకు మళ్లించాలని నిర్ణయించాం అన్నారు.. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం.. ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదన్నారు.. సముద్రంలోకి వృథా అవుతున్న నీటిని బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా వినియోగించుకుంటే తెలంగాణకి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే కష్టనష్టాలు భరిస్తున్నాం. దిగువ రాష్ట్రంగా అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలెందుకు? 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. రాయలసీమలో సాగునీరు అందించే ఐకాపై గత ప్రభుత్వ నాటకం ఆడిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే 3,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇస్తూ 2026 జులై నాటికి నీరు ఇస్తామని తెలిపారు.

రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు పోలవరం నుంచి బనకచర్లకు నీరు అందిస్తాం అని ప్రకటన చేశారు. మిగులు జలాలను, వరద నీటిని ఉపయోగించుకుంటామని.. వరదను బరించాలి అయితే వాటిని వాడకూడదు అంటే ఎలా అని ప్రశ్నించారు. 785టిఎంసి నీళ్లు వివిధ రిజర్వాయర్ లలో నిల్వ ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసింది. నిధుల విడుదలతో సకాలంలో పనులకు కేంద్రం సహకరించింది. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కి.మీ సీసీ రోడ్లు, 250 కి.మీ బీటీ- రోడ్లు నిర్మించాం. ఆరోగ్యాంధ్రప్రదేశ్ విధానంతో వైద్య శాఖను తీర్చిదిద్దాం. సీఎం సహాయనిధి నుంచి ఇప్పటి వరకూ రూ.552 కోట్లు- అందించాం. భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేశాం. వంద గజాల్లోపు స్థలాల్లో ఎలాంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటి నిర్మాణలకు అవకాశం కల్పించాం అని అన్నారు.

# ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 15(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ దేశానికి తలమానికంగా మన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీర్చి దిద్దుకునే మహా యజ్ఞంలో ప్రజలంతా కలిసి రావాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు, పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన ఎండి జహంగీర్ ఫాతిమా



**చిట్యాల ఆగస్టు 15(సాక్ష్యం)** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామం మహమ్మద్ జహంగీర్ ఫాతిమా దంపతులు తమ స్వగృహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి గ్రామ ప్రజలకు పెద్దలకు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు తన తల్లి మహమ్మద్ బియ్యమ్మ జ్ఞాపకార్థం 20 వేల రూపాయల విలువ చేసి బహుమతులను అందజేసి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. స్వాతంత్ర సమరయోధుల అదృష్టాలను ప్రతి ఒక్కరు పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎంఈఓ సైదా నాయక్,పాఠశాల ఇంచార్జ్ గీత,మామిడి రాములు,మామిడి విష్ణు,లోడే రామకృష్ణ,లోడే యాదయ్య,పాకాల చంద్రయ్య, పోలిమేర దశరథ,మహమ్మద్ షాహిద్,మహమ్మద్ జాహీద్, ఎండి షాన్వాస్, మహమ్మద్ అమనుల్లా, మహమ్మద్ ఇంతియాజ్, మామిడి అశోక్,మామిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయసాధనకు కృషి చేయాలి

– కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి




**కోదాడ ఆగస్టు 15: (సాక్ష్యం)** కోదాడ పట్టణంలోని 15 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కోదాడ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పట్టణ అభివృద్ధిలో యువత సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో... అల్తాఫ్ హుస్సేన్, పార సీతయ్య, షఫీ, బాల్రెడ్డి, హెజాజ్, తిరపయ్య , ఆరిప్, మహేందర్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు



**చిట్యాల ఆగస్టు 15 (సాక్ష్యం)** చిట్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసా విద్యాసాగర్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను వాసా విద్యాసాగర్ ఆవిష్కరించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పందిరి రమేష్, వేలుపల్లి వెంకటేశ్వర్లు, బుస్సా శ్రీనివాస్,వాస రామ్మోహన్, కలకుంట్ల రవి, బెలిదె సత్యనారాయణ, ఇమ్మడి వెంకన్న, ప్రొద్దుటూరు హరిశంకర్, బుద్ధ కృష్ణమూర్తి, జగిని వెంకన్న, ప్రొద్దుటూరు కిరణ్ కుమార్, వాస రమేష్, షీలా సత్యనారాయణ, గజ్జల భాస్కర్, వనమా ప్రవీణ్, పోలా నవీన్, ప్రొద్దుటూరు రాజ శంకర్, బోనాల లక్ష్మీనారాయణ, మహిళా నాయకురాలు బెలిదె నర్మద, పందిరి గీత, వాసా రాజేశ్వరి, వనమా హైమా అరుంధతి, వాసా రాధ, బోనాల పద్మ, చందా నాగలక్ష్మి, బుద్ధ విమల, ప్రొద్దుటూరు కల్పన, వాసా జ్యోతి పోల దనమ్మ తదితరులున్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



**మల్కాజ్గిరి ఆగస్టు 15 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి చౌరస్తా లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటీషు బానిస సంకెళ్లు తెంచి%ా% స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పర్వదినం. మన దేశ అస్థిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని మువ్వన్నెల జెండాగా సగర్వంగా ఎగరేసిన ఈ రోజు దేశ చరి త్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్లు, కార్పొరేటర్లు, మహిళలు, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు, యూత్, అభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేశారు.

# చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా జెండా పండుగ





**చౌటుప్పల్ ఆగస్టు 15 (సాక్ష్యం )** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఘనంగా జాతీయ పండుగ జరుపుకున్నారు. ఉదయం నుంచే వివిధ ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాలతో అలంకరించబడ్డాయి.అయా పాఠశాల లో పిల్లలు దేశభక్తి గీతాలు పాడగా, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులు త్రివర్ణ పతాకాలను ఊపుతూ "జై హింద్" నినాదాలతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు.మండల కేంద్రంలో విద్యార్థులు వీధులలో ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాలను ఆలపించారు. వీరమరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరణ చేశారు.విద్యార్థులలో దేశభక్తి చైతన్యం పెంచేందుకు ఆయా పాఠశాలల్లో అధ్యాపకులు ఉపన్యసించారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతున్నాయి: తుమ్మల వీరారెడ్డి



**చిట్యాల ఆగస్టు 15 (సాక్ష్యం)** పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను పాలక పక్షాలు కాలరాస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు జరిగిన ఐడియల్ యూనియన్( సిఐటియు) జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎనిమిది గంటల పని విధానాలకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వస్తి చెప్పి ,12 గంటల పని విధానానికి ఒడిగడితే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 10 గంటల పని విధానానికి వంతపాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను శ్రమదోపిడికి గురిచేస్తున్నాయని విమర్శించారు. కంపెనీలో 35 ఏళ్ల పాటు పని చేసి, పదవి విరమణ పొందుతున్న మంద శంకరయ్య ను శాలువా కప్పి సన్మానించారు. పబ్బు స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నాగయ్య, నాయకులు నరసింహ, వెంకటేశం ,జంగయ్య, సత్తయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి ప్రశంసా పత్రం, నగదు అందజేత



**చిట్యాల ఆగస్ట్ 15(సాక్ష్యం)బీ** చిట్యాల మండలం నేరడ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన కే శృతి ప్రభుత్వ పాఠశాలలు,కేజీబీవీ,మోడల్ స్కూల్స్,గురుకుల పాఠశాలలో బాలికల విభాగంలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి మొదటి స్థానం సాదించినందుకు గాను శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంసా పత్రం,పదివేల రూపాయలను రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నగరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం,జిల్లా కలెక్టర్,ఇలా త్రిపాఠి ఎస్పీ శరత్చంద్ర పవర్,డిఇఓ బిక్షపతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పలువురు శృతిని అభినందించారు.

# రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో తార్నాకలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్, ఆగస్టు 15(సాక్ష్యం)....** తార్నాక లోని రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వంజరి సంఘం అపధర్మ కార్యవర్గం అధ్యక్షులు కాలేరు నరేందర్(నరేష్), ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం (కొండల్), కోశాధికారి కాలేరు అమరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ వంజరి సంఘం ఆధ్వర్యంలో వంజరి కులస్తుల సంక్షేమం అభివృద్ధి కోసం సంఘం పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు స్కాలర్షిప్లు, నోటు పుస్తకాల పంపిణీ, ఇంటర్మీడియట్ ఆపై చదువుకొని 80% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం, వివాహ పరిచయ వేదిక, వయోవృద్ధులకు, వితంతువులకు పెన్షన్ ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు ఏర్పాటుతో పాటు మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు కులస్తులందరూ ఐక్యంగా ఉంటేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని వారు పేర్కొన్నారు.

# కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా పండుగ



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: ఆగస్టు 15):–** జనగామ జిల్లా కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో కార్పెంటర్స్ జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబ చారి 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు కోశాధికారి సాతెల్లి రాజు యూత్ అధ్యక్షులు సరబోజు రాజు ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ సహాయ కార్యదర్శి సుత్తోజు వీరాచారి మహిళా సంఘం అధ్యక్షురాలు గంగాభవాని అలాగే సంఘ సభ్యులు కాసోజు సంతోషి మడిపోజు రాములు సిద్దోజు రమేష్ బండ్ల మల్లేశం సంబోజు బ్రహ్మచారి పడకంటి చంద్రమౌళి కాసాల నరసింహ చారి మరియు మొదలగు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ఎందరో వీరుల త్యాగఫలం

# స్వాతంత్ర దినోత్సవం



**హయత్ నగర్ సాక్ష్యం న్యూస్15:** ఎందరో మహానుభావులు చేసిన త్యాగబలమే మన స్వతంత్ర దినోత్సవం అని హయత్ నగర్ శివం హిల్స్ కాలనీ అధ్యక్షులు యాస శ్యాంసుందర్ రెడ్డి ఈ విధంగా తెలిపారు శివం హిల్స్ కాలనీలో నీ 79 వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నేటి బాల బాలికలే రేపు దేశానికి దిక్సూచి అని అన్నారు దేశంలోని ప్రతి ఒక్కరికి దేశభక్తి భావం ఉండాలని వారు తెలిపారు కాలనీలో చిన్నారులు భరతమాత వేషధారణలో ఇక్కడ అందరినీ ఆకట్టుకున్నారు ఇక్కడ కళాకారుడు దేశభక్తి గీతంతో కాలనీ ప్రజల్ని ఆకట్టుకున్నాడు ఇట్టి కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కొండా శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ చేపూరి యాదగిరి సభ్యులు లింగస్వామి సత్యం రెడ్డి గురువయ్య బ్రహ్మయ్య శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో ఘనంగా 79వ

# స్వతంత్ర దినోత్సవ వేడుకలు

జెండా ఎగురేసిన అధికారులు





**చౌటుప్పల్ ఆగస్టు 15( సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను రంగురంగు జెండాలతో శోభాయమానంగా తీర్చిదిద్దుకున్నారు. జాతీయ జెండా త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు, ప్రజలకు స్వీట్లు పంచారు. స్వాతంత్ర్య రావడానికి అమరులైన పలువురు స్వతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చిట్యాల ఆగస్టు 15 (సాక్ష్యం)** చిట్యాల పట్టణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. పట్టణ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శేపూరి రవీందర్ కూరల లింగస్వామి మండే సైదులు జిట్ట పద్మ బొందయ్య ఆవుల ఆనంద్ బొబ్బలి శివశంకర్ రెడ్డి మందడి జనార్దన్ రెడ్డి ఆగు అశోక్ దగ్గుల సైదులు ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 15 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ని సీతారాంపురం సిపిఎం ఆఫీస్ మిర్యాలగూడ వేద ఫ్రీ స్కూల్లో చిన్నారులు సాంస్కృతిక కార్య కలాపాలలో చూపరు లను ఆకట్టుకున్నారు. తండ్రి ప్రసాద్ తల్లి త్రివేణిల ఇద్దరు కుమారుడు కూతురు విచిత్ర వేషధారణలలో పాల్గొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో చాలా అందంగా ముస్తాబయి చిన్నారుల ఆటపాటలతో చూపరులను ఆకట్టుకున్నారు.

## వరద ప్రవాహ ఉధృతి వలన పరిసర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు: కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 15 ఆగస్ట్** సింగూర్ ప్రాజెక్ట్ వరద ప్రవాహ ఉదృతి ఏడుపాయల అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడం వల్ల వరద ప్రవాహ ఉధృతితో ఏడుపాయల అమ్మవారి ఆలయం వద్దకు నీరు అధిక మొత్తంలో చేరిందని ఆలయం మూసివేయడం జరిగిందని పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రవాహ ఉధృతి బాగా ఉందని ప్రజల ఎవరిని అటువైపు వెళ్ళనీయకూడదని భద్రతపై దృష్టి సారించాలని పోలీస్ యంత్రాంగానికి సూచించడం జరిగింది అన్నారు.. వాతావరణ ప్రతికూల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని ప్రస్తుత వాతావరణం నిర్మానుష్యంగా ఉందని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్










**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (సాక్ష్యం న్యూస్)** 79వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రాంగణంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందరావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరన లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు డాక్టర్ షేక్ రహనా పర్వీన్ ఆధ్వర్యంలో విభాగఅధిపతి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్దేశించి విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, వారి త్యాగాలను స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గుర్తుచేసుకొన్నారు.. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

## ఘనంగా శివంపేటలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్, కార్యాలయంల వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయా శాఖల అధికారులు జాతీయ జెండానుఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఎమ్మార్వో కమలాద్రి చారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, రక్షకభట నిలయంలో ఎస్సై మధుకర్ రెడ్డి, పిఎసిఎస్ కార్యాలయం వద్ద పిఎసిఎస్ సీఈవో మధు, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ బుచ్చనాయక్, శాఖ గ్రంధాలయం వద్ద అర్చన, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి రమాదేవి, వివిధ కార్యాలయంల వద్ద వివిధ అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.

## మల్లాపూర్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం)...** మల్లాపూర్ డివిజన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. మల్లాపూర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తండా వాసు గౌడ్ పాల్గొని జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జనగామ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా
## బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ ప్రధానం



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: ఆగస్టు 15** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉ ద్యోగులకు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ అందించగా 20 సంవత్సరాల నుండి జనగామ మున్సిపాలిటీ మెప్మా డిపార్ట్మెంట్లో పనిచేస్తూ ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో మున్సిపల్ మెప్మా సిఓ షాహిన్ సుల్తానా కి జనగామ కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ ( ఉ త్తమఉద్యోగి ) అవార్డు తీసుకోవడం జరిగింది. మా యొక్క పనిని గుర్తించి అవార్డు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని షాహిన్ సుల్తానా అన్నారు.

## మహనీయులను స్మరించుకోవాలి: గెండెల్లి మధుకర్




**సికింద్రాబాద్, ఆగస్టు 15(సాక్ష్యం) :** స్వాంతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్వరించుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండెల్లి మధుకర్ పేర్కొన్నారు. తార్నాకలోని లండన్ కిడ్స్ ప్లే స్కూల్లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్స వేడుకలు మధుకర్ హాజరై జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సామ్యూల్ జాన్, కోఆర్డినేటర్ బిందు సలీనా, సెంటర్ హెడ్ మెనికా వనమాల తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి పై కప్పు కూలిన సయ్యద్ గౌస్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేయించిన ఆపద్బాంధవుడు.!
తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్కల గ్రామంలో సయ్యద్ గౌస్ ఇంటి పై కప్పు కూలిన విషయం తెలిసిన వెంటనే ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆ కుటుంబానికి సొంత నిధుల నుండి 5000 లు ఆర్థిక సహాయం అందజేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, మాజీ ఎంపిటిసి నర్సింగరావు ,మాజీ ఎంపిటిసి దశరథ, పట్నం శ్రీనివాస్,వడ్ల పాపయ్య చారి, పట్నం రాహుల్,హుస్సేన్, భీమ్రావు, గుద్దటి నర్సింలు, కర్రె నర్సింలు, గొల్ల ఆంజనేయులు, కర్రె సైదులు, షాబు , కుటుంబ సభ్యులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ
## సందర్భంగా సేవా కార్యక్రమాలు



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో నరసాపూర్లో గల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్ల పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
## ఘనంగా 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం)** సికింద్రాబాద్ అసెంబ్లీ తార్నాక డివిజన్లో శుక్రవారం ఆర్టీఏ సభ్యులు తెలంగాణ ప్రభుత్వ%శ%్ నేతికార్ సురేష్ లాల్ లాలాపేట ప్రధాన రోడ్డులో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, మల్లేష్ యాదవ్, కిట్టు ప్రవీణ్ లాల్, రాంలాల్, కిషోర్ యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

### దాశరథి అగ్ని ధార కళావేదిక నిర్మాణానికి
## సహకరించిన పూర్వ విద్యార్థి పంజాల వీరన్న




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని చదువుకున్న పాఠశాలలో దాశరథి అగ్నిధార కళావేదిక నిర్మాణానికి 1990 – 91 పూర్వ విద్యార్థు లు జయ్యారం గ్రామానికిచెందిన ఇదే పాఠశాలలో చది మిత్రుడు పంజాల వీరన్న (యుయస్ఎ) యన్ ఆర్ ఐ రూ 80000ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థు లు వారు చదువుకున్న పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం చాలా ఆనందంగా ఉందని సహకారం అందించిన పంజాల వీరన్న కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి చిన్న గూడూరు మండల తహసిల్దార్ సంపత్ కుమార్ ఎంపీడీవో యాకయ్య, ఉ పాధ్యాయులు సతీష్, వ్యాయామ ఉపాధ్యా యులు జక్కి నాగేష్, పూర్వ విద్యార్థు మున్వర్ బేగ్ (గంగారం ఎంపీడీవో) దోసపాటి మల్లయ్య (ప్రభుత్వం ఉపాధ్యాయులు) శ్రీను, రాము, రాములు, వెంకటేశ్వర్లు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

### లాలాపేట్‌లో శ్రీ దుర్గా స్కూల్లో
## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**సికింద్రాబాద్, ఆగస్టు 15 ( సాక్ష్యం) :** దేశభక్తిని పెంపొందించే విధంగా, సంస్కృతి, సాంప్రదాయాలను విధ్యార్థులకు తెలియజేసేందుకు లాలాపేట్లో శ్రీదుర్గా స్కూల్లో శుక్రవారం వివిద కార్యక్రమాలను నిర్వహించారు. అంతకు ముందు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను స్కూల్ కరస్పాండెంట్ నర్సింహ్మారెడ్డి, సీనియర్ ఉపాద్యాయురాలు పెట్రీషియా, డైరెక్టర్ స్వరూపా రాణి ఎగుర వేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరులైన మమహనీయులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని సూచించారు. బాల్యం నుంచే మహనాయుల త్యాగాల పట్ల విద్యార్థులకు తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని కరస్పాండెంట్ మచ్చ నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రత్యేక డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు అత్యుత్తమ చదువును బోధిస్తున్నామని నరసింహారెడ్డి వెల్లడించారు.

### స్వాతంత్ర్య కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ, గతాన్ని గౌరవించడమే కాకుండా, భవిష్యత్తును నిర్మించడానికి ప్రేరణ తీసుకోవాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం) ....**భారత దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వివిధ కాలనీలల్లో, సంక్షేమ సంఘాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, వివిధ కాలనీ మరియు సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### వంజరి సంఘం ఆధ్వర్యంలో
## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్, ఆగస్టు 15 సాక్ష్యం...** తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వంజరి సంఘం అపధర్మ కార్యవర్గం అధ్యక్షులు కాలేరు నరేందర్(నరేష్), ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం (కొండల్), కోశాధికారి కాలేరు అమరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ వంజరి సంఘం ఆధ్వర్యంలో వంజరి కులస్తుల సంక్షేమం అభివృద్ధి కోసం సంఘం పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు స్కాలర్షిప్లు, నోటు పుస్తకాల పంపిణీ, ఇంటర్మీడియట్ ఆపై చదువుకొని 80 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం, వివాహ పరిచయ వేదిక, వయోవృద్ధులకు, వితంతువులకు పెన్షన్ ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు ఏర్పాటుతో పాటు మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు కులస్తులందరూ ఐక్యంగా ఉంటేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని వారు పేర్కొన్నారు.

### తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో
## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం) ....** సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతఫల్‌మండి డివిజన్‌లోని చిలకలగూడ గాంధీచౌక్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో టిడిపి సీతఫల్మండి డివిజన్ అధ్యక్షులు జివి కృష్ణ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వల్లారపు శ్రీనివాస్ పాల్గొని జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రభు గుప్తా, మల్లేష్ యాదవ్, పరిటాల విజయ్ కుమార్, నాయుడు, చిరంజీవి రాజు, శేషిరేఖ, టైలర్ శ్రీనివాస్, మహేందర్, వెంకటస్వామి తదితరులు హాజరయ్యారు.



### నాచారం బిజెపి ఆధ్వర్యంలో
## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం)...** నాచారం డివిజన్ బిజెపి అధ్యక్షులు కొమ్మగల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు నాచారం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, ప్రకాష్, రవినాయక్ తో పాటుపలురు పాల్గొన్నారు.



## వాడ వాడల రెపరెపలాడిన ముచ్చన్నెల జెండా

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఆగస్టు 15:
79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్మూర్ పట్టణంలో





వాడవాడలా ముచ్చన్నెలజెండారెపరెపలాడింది హౌసింగ్ బోర్డ్ కాలనీలో మహిళా సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ ముందు ఏర్పాటుచేసిన ముచ్చన్నెల జెండాను కాలనీ అధ్యక్షుడు రామోజీ దశరథ్ ఆవిష్కరించగా మహిళా మణులు జండా వందనం చేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘము ముందు ఏర్పాటుచేసిన ముచ్చన్నెల జెండాను గౌరవ అధ్యక్షులు మోత్కూర్ లింగ గౌడ్ ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల హనుమాన్ మందిరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

**-నవనాథపురం పాఠశాలకు వాటర్ ప్యూరిఫై అందజేత:**
ఆర్మూర్ పట్టణంలోని పెద్ద బజార్ లో గల నవనాథపురం పాఠశాల



విద్యార్థుల సౌకర్యాల కొరకై బారడ్ మణికంఠ జ్ఞాపకార్థంగా వాటర్ ప్యూరిఫై విద్యార్థుల కొరకై అందరికీ నీటి సౌకర్యం అందించాలని ఉద్దేశంతో వాటర్ ప్యూరిఫైయర్ లేదని తెలియగానే బారడ్ కిరణ్ వెంటనే స్పందించి యాజమాన్యానికి పంద్రా ఆగస్టు రోజు అందించడం జరిగింది. ఈ సందర్భంగాపాఠశాలయాజమాన్యం బారడ్ కిరణ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. విజయ, డి. ప్రకాష్, ఏ. లావణ్య, ఎం. స్వప్న, జె. అనురాధ, బి. వాహిని, పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి స్కూల్ లో ఈ కేవైసీ రద్దు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి

నారాయణ ఖేడ్ ఆగష్టు 15( సాక్ష్యం న్యూస్ )



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు ఫేస్ క్యాప్చర్ ని రద్దు చేయాలని ఈ కేవైసీ ని కూడా రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఈ కేవైసీ నిర్వహించడంతో ఫేస్ క్యాప్చరింగ్ చేయడంతో ఫోన్ లైన్ ఫోన్ ఆన్లైన్ పనిచేయకపోవడంతో వారికి సంబంధించిన ఫేస్ క్యాప్చరింగ్ అప్లోడ్ కాకపోవడంతో బెనిఫిషర్స్ గాని అంగన్వాడీ టీచర్స్ గాని చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు వీటిని ప్రభుత్వం రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో అంగన్వాడీ టీచర్లకి కనీస వేతనాలు 18000 ఇస్తామని హామీ ఇచ్చారు వెంటనే అమలు చేయాలని అన్నారు రిటైర్మెంట్ వారికి డబ్బులు వెంటనే ఇవ్వాలని అన్నారు ఈ కేవైసీ పేరుతో అధికార వేధింపులు ఆపాలన్నారు గ్రౌండ్ లెవెల్ లో ఆన్లైన్ రాకడ పోవడంతో బెనిఫిషర్స్ చాలా ఇబ్బందికరంగా అక్కడున్న సిబ్బందితో గొడవ కూడా దిగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు మాకు వచ్చే బెనిఫిట్ ఇవ్వకుండా సరే కానీ ఇలాంటి ఇబ్బంది మాకు వద్దు అని కూడా అంగన్వాడీ టీచర్లతో బెనిఫిట్స్ కూడా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు వెంటనే ఈ కేవలం రద్దు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా , పి ఎం జి యువసేన సభ్యులు!!

సాక్ష్యం న్యూస్,శివంపేట:
నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరంలో శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా హాజరైనారు, పి యం జి యువసేన సభ్యులు రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రుద్రారం కురుమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు సాంగోలి రాయన్న 227వ జయంతి వేడుకలు

నారాయణ ఖేడ్ ఆగష్టు 15 ( సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ నియోజకవర్గం రుద్రారం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు క్రాంతివీర సాంగోలి రాయన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు, గొర్ల కాపారుల సహకార సంఘం చైర్మన్ సిందోల్ దశరథ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ 15 ఆగష్టు 1798 – 26 జనవరి 1831 ఒక భారతీయ సైనిక నాయకుడు. బెలగావిలోని సంగోల్లిలోఅనే గ్రామంలో జన్మించిన అతను 19వ శతాబ్దం ప్రారంభంలో కిత్తూరు చెన్నమ్మ రాష్ట్రాన్ని పాలించిన సమయంలో కిత్తూరు రాచరిక రాష్ట్రంలో సైన్యంలో సీనియర్ కమాండర్గా పనిచేశాడు . 1824లో ఈ ఐ సి యొక్క తప్పిద సిద్ధాంతానికి ప్రతిస్పందనగా బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ (%జు×జ%) కి వ్యతిరేకంగా చెన్నమ్మ విఫలమైన తిరుగుబాటుకు నాయకత్వం వహించిన తర్వాత , రాయన్న భారతదేశంలో కంపెనీ పాలనను ప్రతిఘటించడం కొనసాగించాడు . ఈ ఐ సి అధికారానికి వ్యతిరేకంగా మరొక తిరుగుబాటుకు నాయకత్వం వహించిన తరువాత, అతను చివరికి బ్రిటీష్ వారిచే బంధించబడ్డాడు మరియు 1831లో ఉరితీయబడ్డాడు.ఏప్రిల్ 1830లో, రాయన్నను చివరకు శివలింగప్పతో



పాటు బ్రిటీష్ వారు పట్టుకున్నారు, వారు అతనిని న్యాయస్థానంలో విచారించి మరణశిక్ష విధించారు. 26 జనవరి 1831న, ముప్పై మూడు సంవత్సరాల వయస్సులో, నందగడ్ గ్రామ సమీపంలోని ఒక మర్రి చెట్టుకు బ్రిటీష్ అధికారులు ఉరితీసి ఉరితీశారు . అతని మరణం తరువాత, అతన్ని నంగదాద్ సమీపంలో ఖననం చేశారు. రాయన్న యొక్క సన్నిహిత సహచరుడు, సంగొల్లి బిచ్చుగట్టి చన్నబసప్ప అతని సమాధిపై ఒక మర్రి మొక్కను నాటాడు, అది నేటికీ అలాగే ఉందిబీ అతని సమాధి దగ్గర ఒక స్తంభాన్ని కూడా ఏర్పాటు చేశారు. కర్ణాటక ప్రభుత్వం 21 వ శతాబ్దంలో ఒక పాఠశాల, రాక్ గార్డెన్ మరియు మ్యూజియంకు రాయన్న పేరు పెట్టింది.
అని దశరథ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులువినోద్ పాటిల్,శ్రీకాంత్ రెడ్డి, గొర్లకాపరుల సహకార సంఘం మాజీ చైర్మన్ భూంగొండ, డైరెక్టర్లు, భూంగొండ, అడవిగొండ, యువ నాయకులు విష్ణు, ప్రవీణ్, సురేష్, ఏగొండ,మల్లేష్ అరవింద్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు


## ఘనంగా పల్లా వీరాభిమాని జన్మదిన వేడుకలు

జనగాం జిల్లా బ్యూరో.
సాక్ష్యం న్యూస్:ఆగస్టు15 :
పల్లా వీరాభిమాని మహమ్మద్ యాకుబ్ పాషా గారి జన్మదిన సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని శుక్రవారం హైదరాబాద్ లో కలసి ఆశీర్వాదం తీసుకున్నారు. జనగామ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, ఇచ్చిన మాట ప్రకారం ఉచిత వైద్యం అందిస్తూ, కాలికి గాయం అయినప్పటికీ అభివృద్ధి లక్ష్యంగా ఎనలేని సేవలు అందిస్తున్న పల్లా సార్పై ఉన్న అపారమైన అభిమానంతో "పల్లా తో మా పయనం" అనే పాటను వారు సొంతంగా. వ్రాయించి. పాడించి. వారు కూడా ఈ పాటకు కోరస్ అందించడం జరిగింది ఈ పాటను పల్లా గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధర్మపురి శీను, జనగామ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం. సీనియర్ నాయకులు అబ్బాస్, జనగామ మండల మైనార్టీ అధ్యక్షులు యాకుబ్ పాషా, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదారాజు చందు, జనగామ సోషల్ మీడియా ఇంచార్జ్ తుంగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పరవళ్లు తొక్కుతూ మత్తడి పడుతున్న పాఖాల

### ఆనందంలో రైతాంగం

ఖానాపురం (సాక్ష్యం న్యూస్ ) :
రైతుల పాలిట కల్పతరువు ప్రకృతి అందాలకు నిలయమైన పాఖాల సరస్సు పరవళ్ళు తొక్కుతూ మత్తడి పడుతూ కనువిందు చేస్తుంది . ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాఖాల నీటిమట్టం క్రమేణా పెరుగుతూ సరస్సు పూర్తి సామర్థ్యం 30.2 అడుగులకు చేరుకొని శుక్రవారం తెల్లవారుజాము నుంచి 4 ఇంచుల తో మత్తడి పోయ సాగింది. పాఖాల మత్తడి పోస్తున్న సమాచారం తెలుసుకొని పాఖాల అందాలను వీక్షించడానికి రైతులు పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నారు. కాకతీయుల కాలంలో నిర్మి తమైన పాఖాల సరస్సు ధాన్యాగారాన్ని అందించడమే గాక ప్రకృతి అందాలకు నిలయమై పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. పాతిక వేలు ఎకరాలకు సాగు నీరు అందిస్తూ వ్యవసాయ కూలీల పాలిట ఇల వేల్పుగా, 35వేల మంది రైతు కుటుంబాల పాలిట కల్పతరువుగా వెలుగొందుతోంది. కాకతీయుల కాలంలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతను ఇచ్చి నీటి వసతుల ఏర్పాటుకు గోలుసుకట్టు చెరువులను నిర్మించారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మండలంలోని అశోక్ నగర్ శివారులో 1213లో



గణపతి చక్రవర్తి పాఖాల సరస్సు నిర్మించారు. కేవలం వర్షాధార మైన పాఖాల సరస్సు ఆనాడు కేవలం 5 వేల ఆయకట్టుకు మాత్రమే సాగునీరందించేది. కాలక్రమేణా పెరుగుతున్నఅ జనాభా కు అనుగుణంగా పోడు భూముల సాగు విస్తీర్ణం పెరిగి నేటికి పాతికవేల ఆయకట్టుకు చేరుకుంది . పాఖాల సరస్సుకు రెండు ప్రధాన తూములు అందులో గండు తూము, సంగెం తూముల గుండా నీరు బయటకు ప్రవహించి తుంగబంధం,జాలుబంధం,పస్నూరు, మాటు వీరారం ,సంగెం 1 ,2,3 ,ప్రధాన కాలువల ద్వారా పాతిక వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట భూములకు సాగు నీరందిస్తుంది. ఫాఖాల సరస్సు సాగు నీటితో ఖానాపురం, చెన్నారావుపేట,గూడూరు, మహబూబాద్ పరిసర ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తుంది.

## పాఖాలపై పర్యాటకుల సందడి

ఖానాపురం ఆగష్టు15(సాక్ష్యం న్యూస్ ):
ప్రకృతి అందాలకు నిలయమైన పాఖాల సరస్సును వీక్షించడానికి పర్యాటకులు



భారీ సంఖ్యలో రావడంతో పాఖాల పై సందడిగా నెలకొంది. ఖరీఫ్ లో కురిసిన భారీ వర్షాలకు పాఖాల పూర్తి సామర్థ్యం 30.2 అడుగులు చేరుకొని మత్తడి పోస్తుంది. పాకాల ఆయకట్టు కింద పాతికవేల ఏకరాల ఆయకట్టుకు సాగునీరందిస్తున్న పాఖాల రెండోపంటకు సైతం సాగుకు అంవకాశం ఉంది. పాఖాల అందాలను కనులారా వీక్షించిన డానికి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగించుకుని జిల్లా నలుమూలల నుండి పర్యాటకులు,విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చి వెళ్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పాఖాల సరస్సు వ్యవసాయపరంగానే కాకుండ ప్రకృతి ప్రసాదించిన అందాలతో పర్యాటక కేంద్రంగా నిలిచింది.దట్టమైన పచ్చనిచెట్లు, పక్షుల కిలకిల రాగాలు,చల్లటి గాలులతో గుట్టల మధ్య సరస్సు అందమైనస్థావరంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. పాఖాలకు చేరుకున్న వారికి ప్రశాంతమైన వాతావరణం, సరస్సులో వచ్చే అలలు,మొసళ్ళ ప్రదక్షిణలతో పర్యాటకులు ఆహ్లాదాన్ని పొందుతున్నారు. సరస్సు మధ్యన ఎతైన చిలకలగుట్ట దానికి మూడు వైపులా సరస్సు నీటి దృశ్యం పర్యాటకులను అమితంగా ఆకట్టుకుంటుంది.కాకతీయుల వ్యవసాయ పరిగణన కీర్తి చాటేరీతిలో సరస్సుకు గల గండుతూముపై ఇనుపనాగలి .కట్టపై రామక్క(మైసమ్మ) గుడి సమీపంలో కాకతీయుల సంస్కృతి లిపి చెక్కబడిన స్థూపం పర్యాటకులను ఆలోచింపజేస్తుంది. పాఖాల వద్ద చిల్డ్రన్ పార్కు , గార్డెన్ లలో పర్యాటకులు సేద తీరుతున్నారు. పాఖాల అందాలను వీక్షించడానికి వస్తున్న పర్యాటకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందనే చెప్పాలి. పాఖాల మత్తడి వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ ఐరఘుపతి ,పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. నర్సంపేట ఫారెస్ట్ రెంజర్ రవికిరణ్ పాఖాలను సందర్శించారు.



వరంగల్ లోని సికెయం కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ , అధ్యాపకులు ,సిబ్బంది, పిఈటీ సతీష్ విద్యార్థులు పాల్గోన్నారు.
---వరంగల్ (సాక్ష్యం న్యూస్ ) :

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం):
నాచారం డివిజన్ పరిధిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య



దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా పాల్గొని పతాకావిష్కరణ చేసిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు ,పి.సంపత్,డి. యాదగిరి.ఆగయ్య,పున్న వెంకటేష్, అనురాధ, రూప,రమ,కృష్ణవేణి,సుశీల యూనియన్ సభ్యులు ఇతర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పోతగాని గోపాల్ గౌడ్ ,రాజి రెడ్డి, గంధమల్ల గోపి, మొర నర్సింహా రెడ్డి, క్రాంతికుమార్, మంజులవాణి, కాలనీ వాసులు ఎండి. అన్వర్, యాదగిరి, గణేష్, అల్లం భాయ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థ

సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం)
దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థ (ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.డబ్ల్యూ.ఓ) సికింద్రాబాద్లోని చిలకలగూడలోని



విద్యా విహార్ హైస్కూల్, సికింద్రాబాద్లోని లాలాగూడలోని సెంట్రల్ హాస్పిటల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంది. దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు వందన శ్రీవాస్తవ విద్యా విహార్ హైస్కూల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థుల సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సంధర్భంగా వందన శ్రీవాస్తవ మంచి భవిష్యత్తు కొరకు వున్న అవకాశాలను ఉపయోగించుకుని చదువులో రాణించాలని విద్యార్థులకు సూచించారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోవద్దని కూడా ఆమె సభకు సూచించారు. ఇప్పుడు మన దేశ పురోగతి, అభివృద్ధి భవిష్యత్ తరాల విద్యార్థుల చేతుల్లో ఉందని ఆమె అన్నారు. దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు, వందన శ్రీవాస్తవ ఇతర కార్యనిర్వాహక కమిటీతో కలిసి లాలాగూడలోని కేంద్రీయ హాస్పిటల్ను సందర్శించి, నవజాత శిశువుల తల్లులకు గైనకాలజీ వార్డులో బేబీ బెడ్డింగ్ మరియు హిమాలయ గిఫ్ట్ కిట్లను పంపిణీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు ఆహారం వడ్డించడానికి 150 స్టీల్ ప్లేట్లను విరాళంగా ఇచ్చారు.

## మల్లి కంటి వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, ఆగస్టు 15 (సాక్ష్యం):



తార్నాక సెయింట్ ఆన్స్ వద్ద ఉన్న ఆటో యూనియన్ నాయకులు, లేబర్ అడ్డా నాయకులు ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మూడు రంగుల జెండాను జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి ఆవిష్కరించారు. బండ చంద్రారెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి మలికంటి వీరన్న, మల్లికంటి రమాదేవి, బండ శివారెడ్డి, కొన్నె సంపత్, కేదార్, ఆటోయూనియన్ నాయకులు మల్లయ్య, పెయింటర్ రాజు, లక్ష్మణ్, నరేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ధోనీపై కోపంతో ముందే రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నా

## డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు

విధ్వంసకర బ్యాట్స్‌మన్‌గా వీరేంద్ర సెహ్వాగ్ ఫేమస్. అతనికి బౌలింగ్ చేయాలంటనే మ్యాచ్ ముందు మంచి బౌలర్లు వణికిపోయేవారు. ఎందుకంటే అతను తన వికెట్‌ను సైతం పట్టించుకోకుండా మొదటి బంతి నుంచే భారీ షాట్లు కొట్టడానికి ప్రయత్నించేవాడు. అయితే చాలా సంవత్సరాల తర్వాత భారత డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఓ ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు. గతంలో ఎంఎస్ ధోని తనను జట్టు నుండి తీసేసినప్పుడు రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు. సచిన్ టెండూల్కర్ సలహాతో తాను ఎలా కం బ్యాక్ చేశాడో మాజీ బ్యాటర్ వివరించాడు. యాంకర్ పద్మజిత్ తో సెహ్వాగ్ యూట్యూబ్ ఛానెల్ లో మాట్లాడుతూ.. "2007-08లో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్ తొలి 3 మ్యాచ్‌ల తర్వాత, ఎంఎస్ ధోని నన్ను జట్టు నుండి తప్పించాడు. ఆ తర్వాత కొంతకాలం నాకు భారత జట్టులో స్థానం దొరకలేదు. అప్పుడు నేను ప్లేయింగ్ 11 లోకి రాకపోతే, వన్డే క్రికెట్ ఆడకూడదని నిర్ణయం తీసుకున్నాను' అని తెలిపాడు. ఆ తర్వాత సచిన్ దగ్గరకు వెళ్ళానని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పాడు. "నేను సచిన్ టెండూల్కర్ దగ్గరకు వెళ్లి వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పాను. సచిన్ తాను సైతం 1999 నుండి 2000 వరకు అలాంటి ఇబ్బంది పడ్డానని, రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని చెప్పారు. కానీ ఆ కష్టకాలం గడిచిపోయింది. భావోద్వేగంతో ఎలాంటి పెద్ద నిర్ణయాలు తీసుకోకూడదు. 1 లేదా 2 సిరీస్ ల సమయం తీసుకో.. మళ్లీ మంచి రోజులు వస్తాయి. ఆ తర్వాత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సచిన్ నాకు చెప్పారు." అని సెహ్వాగ్ ఆసక్తికర విషయం తెలిపాడు. వీరేంద్ర సెహ్వాగ్ 1999 నుండి 2013 వరకు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2007 టీ20 వరల్డ్ కప్, 2011 వన్డే ప్రపంచ కప్ నెగ్గిన భారత జట్టులో సభ్యుడు సెహ్వాగ్. 2002 %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీని పంచుకున్న టీంలోనూ సభ్యుడు. విధ్వంసకర భారత బ్యాటర్‌గానే కాదు, ప్రపంచంలోనే బెస్ట్ డ్యాషింగ్ బ్యాటర్‌గా పేరు గాంచాడు. తన ప్రదర్శనకు 2008లో విజ్డెన్ లీడింగ్ క్రికెటర్ ఇన్ ది వరల్డ్‌గా నిలిచిన సెహ్వాగ్.. మరుసటి ఏడాది అవార్డు నిలుపుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. %×జజ% క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో సైతం చేరాడు. 20 అక్టోబర్ 2015న అన్ని రకాల అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు సెహ్వాగ్. వన్డేల్లో రెండు డబుల్ సెంచరీలు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో రెండు ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాటర్. ప్రపంచంలో వన్డే క్రికెట్లో డబుల్ సెంచరీ, టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ చేసిన ఇద్దరు ఆటగాళ్లలో ఒకడు. సెహ్వాగ్ తరువాత భారత్ నుంచి టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్ కరుణ్ నాయర్. సెహ్వాగ్ 104 టెస్టుల్లో.. 180 ఇన్నింగ్స్ ల్లో 49.34 సగటుతో 8,586 పరుగులు సాధించాడు.

# పాండ్యకు నిరాశ తప్పదా?

టీమ్‌ఇండియాకు వైట్ బాల్ ఫార్మాట్ కెప్టెన్‌గా రోహిత్‌కు వారసుడిగా హార్దిక్ పాండ్య సరైన ఎంపిక అని గతంలో చర్చ జరిగింది. బ్యాట్, బంతితో అదరగొట్టగల సామర్థ్యం ఉన్న హార్దిక్ తదుపరి పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించడం ఖాయం అనిపించింది. కానీ మారిన పరిస్థితులు హార్దిక్ కెప్టెన్ ఆశలను సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఇప్పుడు రేసులో టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్ మన్ గిల్ వచ్చేశాడు. పరిమిత ఓవర్లలో భారత జట్టుకు నాయకత్వం వహించేందుకు ముందంజలో ఉన్నాడు. సెప్టెంబర్ 9- 28 వరకు యూఏఈ వేదికగా జరగనున్న ఆసియా కప్ నకు జట్టును ప్రకటించేందుకు టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో జట్టును ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ స్పోర్ట్స్ సైన్స్ బృందం పంపే ఆటగాళ్ల వైద్య నివేదికల ఆధారంగా జట్టును ఎంపిక చేయనున్నారు. ఇటీవలే హెర్నియా సర్జరీ చేయించుకున్న భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్ నెస్‌పై అప్పుడే అనుమానాలు వీడనున్నాయి. ప్రస్తుతమైతే అతడు బెంగళూరులో నెట్స్‌లో ముమ్మరంగా ప్రాక్టీసు చేస్తున్నాడు. ఒకవేళ సూర్య కుమార్ దూరమైతే ఆసియా కప్ నకు ఎవరు కెప్టెన్సీ వహిస్తారనే ఆసక్తి నెలకొంది. పాండ్యకు పగ్గాలు అప్పగిస్తారా? గిల్ వైపునకు మొగ్గు చూపుతారా? అనే ఉత్కంఠ నెలకొంది. గతేడాది శ్రీలంక పర్యటనలో సూర్యకుమార్ టీ20 కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. అప్పుడు గిల్ వైస్ కెప్టెన్. ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్‌లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. హార్దిక్ పాండ్య ట్రాక్ రికార్డ్ బాగున్నప్పటికీ అతడికి కెప్టెన్సీ పదవి ఇటీవల సిరీస్‌లలో దక్కలేదు. యాదవ్ వైపునకు మొగ్గు చూపి టీ20 పగ్గాలు అప్పజెప్పారు. కెప్టెన్‌గా సూర్య బాగానే జట్టును నడిపించాడు. సంజు శాంసన్ వంటి ప్లేయర్ల ప్రతిభను బయటకు తీసుకురావడంతో సూర్యకు ప్రశంసలు దక్కాయి. అయితే పాండ్యకు వైస్ కెప్టెన్‌గా అవకాశం దక్కలేదు. గిల్, అక్షర్ ఇప్పటివరకు టీ20 ఫార్మాట్‌లో వైస్ కెప్టెన్లుగా వ్యవహరించారు. టీమ్ ఇండియా హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. సూర్యను కెప్టెన్‌గా నియమించారు. గిల్‌ను వైస్ కెప్టెన్‌గా పదోన్నతి కల్పించారు. గంభీర్ రాక పాండ్య అవకాశాలను మరింత తగ్గించిందనే వాదనలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం టీ20ల్లో పాండ్య ప్రదర్శన కూడా అంతంతమాత్రంగానే ఉంది.



సూర్యకుమార్ యాదవ్ పొట్టి ఫార్మాట్లో టీమ్ ఇండియాను నడిపించాడు. రోహిత్ టీ20లకు గుడ్ బై చెప్పిన తర్వాత సూర్య ఆధ్వర్యంలోనే భారత జట్టు ఎక్కువ మ్యాచ్‌లను ఆడింది. పాండ్య టీ20ల్లో టీమ్ ఇండియాకు సక్సెస్ ఫుల్‌గా నాయకత్వం వహించాడు. ఐపీఎల్ లోనూ బలమైన ముద్ర వేశాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌ను ఆ జట్టు తొలి సీజన్ లో టైటిల్‌ను అందించాడు. 2023లో ఫైనల్‌కు చేర్చాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పాడు. దీంతో టీ20 ఫార్మాట్‌కు కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యనే బెస్ట్ ఆప్షన్ అని అందరూ భావించారు. అయితే, సెలెక్టర్లు పాండ్యా ఫిట్ నెస్‌పై సందేహాలను వ్యక్తం చేశారు. సూర్యకుమార్ 2024 ప్రపంచ కప్ ఫైనల్‌లో రాణించాడు. కెప్టెన్‌గా టీమ్‌ఇండియాకు 10 విజయాలు అందించాడు. టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అదరగొడుతున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రాణించాడు. సిరీస్ చేజారిపోకుండా సమం అయ్యేలా చూశాడు. అలాగే అదే సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. గతేడాది శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇటీవలే జింబాబ్వేలో జరిగిన టీ20 సిరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 4-1తేడాతో భారత్ సిరీస్‌ను గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే గిల్‌పై మాజీ సెలెక్టర్ దేవాంగ్ గాంధీ ప్రశంసలు కురిపించాడు. టీమ్‌ఇండియాకు గిల్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్‌గా ఉండాలని అభిప్రాయపడ్డాడు. గిల్ 2017లో విరాట్‌కు ఉన్నటువంటి దూరదృష్టి ఉందని చెప్పాడు. గిల్‌ను టెస్ట్ కెప్టెన్‌గా నియమించడం ద్వారా అజిత్ అగార్కర్ గొప్ప దూరదృష్టిని చూపించాడని కొనియాడాడు. "టీ20ల్లో గిల్ నాయకత్వ పాత్ర పోషించాలి. సూర్య తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే దానిపై స్పష్టమైన సందేశం ఉండాలి. 2000 నుంచి టీమ్ ఇండియా అన్ని ఫార్మాట్లకు ఒకే కెప్టెన్ ఉన్న సమయంలో ఐసీసీ ట్రోఫీలను గెలుచుకుంది. గిల్ ఒక బ్యాటర్ గా రాణిస్తున్నాడు. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు" అని గాంధీ తెలిపాడు. టీ20 ఫార్మాట్‌లో టీమ్‌ఇండియాకు హార్దిక్ చాలా కీలకం. ఆయన అవసరం జట్టుకు చాలా ఉంది. గేమ్‌ను పూర్తిగా మార్చేయగల పవర్ హిట్టర్ పాండ్య. కీలక వికెట్లు తీయగల బౌలర్. కెప్టెన్సీ పదవిని పక్కన పెట్టి ప్రస్తుతం పాండ్య తన ప్రదర్శనపై దృష్టి సారించాలి. బ్యాట్, బంతితో రాణించి తన ఫామ్‌ను నిరూపించుకోవాలి.

# సంపదలో అంబానీతో టీమిండియా క్రికెటర్ పోటీ


విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ క్రికెట్ ప్రపంచంలో కీలక పేర్లు. తమ ఆట ఆధారంగా ఎంతో డబ్బు సంపాదించారు. నికర విలువ పరంగా వీరు అగ్రశ్రేణి క్రికెటర్ల జాబితాలో ఉన్నారు. అయితే, వీళ్లను మించి ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్ల జాబితాలో చేరిన 28 ఏళ్ల భారతీయ ఆటగాడి గురించి మీకు తెలుసా? సంపాదన పరంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కంటే చాలా



ముందున్న వ్యక్తి గురించి తెలుసుకుంటే కచ్చితంగా షాక్ అవుతారు. నికర విలువ పరంగా, ఈ ఇద్దరు ఆటగాళ్ళు ఎక్కడా కనిపించరు. ఇప్పుడు చెప్పబోయే వ్యక్తి భారతదేశానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీకి గట్టి పోటీని ఇస్తున్నారని నేరుగా చెప్పవచ్చు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ ద్వారా ఎంతో డబ్బు సంపాదించారు. ఇది మాత్రమే కాదు వీరు ప్రకటనలు, ప్రమోషన్ల ద్వారా కూడా చాలా డబ్బు సంపాదిస్తున్నారు. నివేదికల ప్రకారం, విరాట్ కోహ్లీ మొత్తం నికర విలువ దాదాపు రూ. 1050 కోట్లు కాగా, రోహిత్ శర్మ నికర విలువ దాదాపు రూ. 214 కోట్లు. కానీ, 28 ఏళ్ల భారతీయ ఆటగాడు నికర విలువ పరంగా చాలా ముందున్నాడు. ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా కుమారుడు ఆర్యమాన్ బిర్లా గురించి చాలా తక్కువ మంది క్రికెట్ ప్రేమికులకు తెలుసు. ఆయన జులై 9, 1997న మహారాష్ట్రలోని ముంబైలో జన్మించాడు. అయితే, ఆర్యమాన్ బిర్లా క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇక మనీ గురించి మాట్లాడుకుంటే, ఆయన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల కంటే మాత్రమే కాకుండా సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీల కంటే కూడా చాలా ముందున్నాడు. ఇక ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్లలో ఆయన మొదటి స్థానంలో ఉన్నాడు. ఆర్యమన్ బిర్లా మొత్తం సంపద 70,000 కోట్లు. 15 సంవత్సరాలుగా క్రికెట్ ఆడుతున్న కోహ్లీ (1050 కోట్లు), రోహిత్ (214 కోట్లు) ఎక్కడ ఉన్నారో మీరే ఊహించుకోండి. కాగా, ఆర్యమాన్ బిర్లా తన క్రికెట్ కెరీర్‌లో లోతైన ముద్ర వేయలేకపోయాడు. ఆర్యమాన్ బిర్లా 2022 సంవత్సరంలో క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాలని నిర్ణయించుకున్నాడు. 22 సంవత్సరాల వయస్సులో క్రికెట్ నుంచి రిటైర్ కావడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచాడు. నికర విలువ పరంగా విరాట్ కోహ్లీ కంటే ధనవంతుడైన ఆర్యమాన్ బిర్లా, మధ్యప్రదేశ్ దేశవాళీ క్రికెట్‌లో భాగంగా ఉన్నాడు. ఈ జట్టు తరపున అతను ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 9 మ్యాచ్‌లు ఆడాడు. 16 ఇన్నింగ్స్‌లలో 414 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతని బ్యాట్ నుంచి 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీ కనిపించాయి. లిస్ట్ %ూా% గురించి చెప్పాలంటే, అతను 4 మ్యాచ్‌లలో 3 ఇన్నింగ్స్‌లలో 36 పరుగులు చేశాడు. అదే సమయంలో, అతను 2018లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదటి సీజన్ విజేత రాజస్థాన్ రాయల్స్‌లో భాగమయ్యాడు. రాజస్థాన్ రాయల్స్ ఆర్యమాన్ బిర్లాను రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది. కానీ, ఈ కాలంలో అతనికి ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. అటువంటి పరిస్థితిలో, %ఞూా%లో అరంగేట్రం చేయాలనే అతని కల నెరవేరలేదు.

# రెండో వన్డేలో భారత ఏ జట్టు సంచలన విజయం

భారత ఏ మహిళా క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. టీ20 సిరీస్‌లో ఓటమి తర్వాత, వన్డే సిరీస్‌లో టీమ్ ఇండియా అద్భుతంగా పుంజుకుంది. ఆస్ట్రేలియా-ఎతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భారత ఏ జట్టు, రెండో వన్డేలో 2 వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించి, సిరీస్‌ను కైవసం చేసుకుంది. చివరి ఓవర్‌లో ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్ బ్రిస్బేన్‌లో జరిగింది. బౌలింగ్‌లో మిన్ను మణి, బ్యాటింగ్‌లో లోయర్ ఆర్డర్ చేసిన అద్భుతమైన పోరాటం ఈ చారిత్రక విజయానికి కారణం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా-ఎ జట్టు, 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసింది. ఆ జట్టు తరపున ఓపెనర్ ఎలిస్సా హీలీ 91 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా, కిమ్ గార్త్ 41 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. కానీ, ఇతర బ్యాట్స్‌మెన్ 30 పరుగుల మార్క్‌ను కూడా



దాటలేకపోయారు. దీనికి ప్రధాన కారణం భారత బౌలర్ల అద్భుత ప్రదర్శన. భారత్ తరపున మిన్ను మణి తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లను తీవ్రంగా ఇబ్బంది పెట్టి 3 కీలక వికెట్లు తీసింది. సాయిమా ఠాకూర్ 2 వికెట్లు తీయగా, టిటాస్ సాధు, రాధా యాదవ్, ప్రేమ రావత్, తనుజా కన్వర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. 266 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఏ జట్టుకు ఆరంభం అంత బాగా లేదు. ఒక దశలో 157 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ యాస్తిక భాటియా 66 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, టాప్ ఆర్డర్‌లో ఆమెకు ఎవరూ సహకరించలేదు. కానీ, లోయర్ ఆర్డర్ నుండి అద్భుతమైన పోరాటం మొదలైంది. రాధా యాదవ్ 60 పరుగులు చేసి జట్టును నిలబెట్టగా, తనుజా కన్వర్ 50, ప్రేమ రావత్ 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచి చివరి ఓవర్‌లో జట్టుకు విజయాన్ని అందించారు. ఆస్ట్రేలియా వంటి బలమైన బౌలింగ్ అటాక్‌ను ఎదుర్కొని సాధించిన ఈ విజయం చాలా గొప్పది. ఈ విజయంతో భారత ఏ మహిళా క్రికెట్ జట్టు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 2-0తో అజేయ ఆధిక్యాన్ని సాధించి సిరీస్‌ను గెలుచుకుంది. అంతకు ముందు మొదటి మ్యాచ్‌లోనూ భారత జట్టు 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇప్పుడు చివరి వన్డే ఆగస్టు 17న జరగనుంది. ఆ తర్వాత ఒక అనధికారిక టెస్ట్ మ్యాచ్ కూడా ఉంది.


# పరుగుల వర్షం కురిపిస్తున్న మొహమ్మద్ తహా

31 ఏళ్ల భారత బ్యాట్స్‌మన్ మహారాజా ట్రోఫీలో పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. హుబ్లి టైగర్స్ తరపున ఓపెనర్‌గా ఆడే ఈ తుఫాన్ బ్యాటర్ మొదటి రెండు మ్యాచ్‌లలో బౌలర్లను చిత్తు చేసి సెంచరీలు చేశాడు. ఈ కర్ణాటక బ్యాట్స్‌మన్ పేరు మొహమ్మద్ తహా, మహారాజా ట్రోఫీలో తన బ్యాట్‌తో నిప్పులు చెరుగుతున్నాడు. ఆ జట్టు ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. మొహమ్మద్ తహా రెండింటిలోనూ సెంచరీలు చేయడం గమనార్హం. హుబ్లీ టైగర్స్ ఓపెనర్ మహ్మద్ తాహా బ్యాట్ ఆగడం లేదు. ఈ తుఫాను బ్యాటర్ జట్టు తొలి మ్యాచ్‌లో 101 పరుగులు సాధించాడు. శివమొగ్గ లయన్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో, తాహా 53 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 101 పరుగులు చేశాడు. అతను 190 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. బెంగళూరు బ్లాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పరుగులను ఛేదించే క్రమంలో తాహా మళ్ళీ 101 పరుగులు చేసినప్పుడు కూడా అదే డెడ్లీ స్టైల్ కనిపించాడు. ఈసారి అతను 54 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సర్లతో 187 స్ట్రైక్ రేట్‌తో ఈ పరుగులు చేశాడు. హుబ్లీ టైగర్స్ రెండు మ్యాచ్‌లను గెలిచింది. మొహమ్మద్ తాహా రెండు మ్యాచ్‌ల్లో 13 సిక్సర్లు, 19 ఫోర్లతో 202 పరుగులు చేశాడు. 100 కంటే ఎక్కువ సగటు, దాదాపు 190 స్ట్రైక్ రేట్‌తో స్కోరింగ్ చేస్తున్న అతను ప్రస్తుతం మహారాజా ట్రోఫీ %ఖూజాూ ు%20 లీగ్ 2025లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా మారాడు. ఆసక్తికరంగా, ఇప్పటివరకు మరే ఇతర బ్యాట్స్‌మన్ కూడా 100 పరుగులు కూడా పూర్తి చేయలేకపోయాడు. రెండవ స్థానంలో రెండు మ్యాచ్‌ల్లో 90 పరుగులు చేసిన రోహన్ పాటిల్ ఉన్నాడు. దేవదత్ పడిక్కల్ నాయకత్వంలోని హుబ్లి టైగర్స్ జట్టు ఆధిపత్యం చెక్కుచెదరకుండా ఉంది. ఆ జట్టు ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. మొదటి మ్యాచ్‌లో పరుగులను కాపాడుకుంటూ 29 పరుగుల తేడాతో గెలిచింది. రెండవ మ్యాచ్‌లో పరుగులను ఛేదిస్తూ రెండు వికెట్ల తేడాతో గెలిచింది. పాయింట్ల పట్టికలో 4 పాయింట్లతో జట్టు రెండవ స్థానంలో ఉంది. మూడు మ్యాచ్‌ల్లో 5 పాయింట్లతో మంగళూరు డ్రాగన్స్ జట్టు అగ్రస్థానంలో ఉంది. హుబ్లి టైగర్స్ తదుపరి మ్యాచ్ మంగళూరు డ్రాగన్స్‌తో జరుగుతుంది. ఈ మ్యాచ్ ఆగస్టు 15న జరుగుతుంది. ఈ మ్యాచ్ గెలవడం ద్వారా, హుబ్లి జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచే అవకాశం ఉంది. 2016లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో కర్ణాటక తరపున సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో మొహమ్మద్ తాహా అరంగేట్రం చేశాడు. కానీ, కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. చివరిసారిగా 2017లో తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో కర్ణాటక తరపున ఆడాడు. ఇప్పటివరకు మొత్తం 22 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఈ డాషింగ్ బ్యాట్స్‌మన్ 24.60 సగటుతో 369 పరుగులు చేశాడు. అతని అత్యుత్తమ స్కోరు 47 పరుగులు నాటౌట్‌గా ఉంది. ఫస్ట్ క్లాస్‌లో, అతను 15 మ్యాచ్‌ల్లో 31.64 సగటుతో 791 పరుగులు చేశాడు. అతని పేరు మీద రెండు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్‌లో తహా అత్యుత్తమ స్కోరు 226 పరుగులు. 13 లిస్ట్ ఎ మ్యాచ్‌ల్లో, అతను 26.66 సగటుతో 240 పరుగులు చేశాడు. అతని అత్యుత్తమ స్కోరు 47 పరుగులు.



# ధోనీ వల్లే నా కెరీర్ నాశనం: మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కారణంగానే తన కెరీర్ నాశనమైందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. మెరుగైన ప్రదర్శన చేసినా జట్టు నుంచి తప్పించాడని ఆరోపించాడు. జట్టులో ప్రధాన పేసర్‌గా.. పేస్ ఆల్‌రౌండర్‌గా వెలుగొందిన ఇర్ఫాన్ పఠాన్ 2009లో ఉన్నట్టుండి జట్టుకు దూరమయ్యాడు. భారత్ తరఫున చివరి మ్యాచ్‌ను ఇర్ఫాన్ పఠాన్ 2012 అక్టోబర్‌లో ఆడాడు. ఆ తర్వాత మళ్లీ జట్టులోకి రాలేకపోయిన అతను.. 2020లో రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ పఠాన్ తన కెరీర్‌కు సంబంధించి సంచలన విషయాలను వెల్లడించాడు. ధోనీ కారణంగానే భారత జట్టులో చోటు దక్కలేదని అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ పరోక్షంగా చెప్పాడని తెలిపాడు. కెప్టెన్‌గా తుది జట్టును ఎంచుకునే హక్కు ధోనీకి ఉందని, అతన్ని తాను తప్పుబట్టడం లేదని స్పష్టం చేశాడు. శ్రీలంకతో జరిగిన



సిరీస్‌లో నా అన్న యూసఫ్ పఠాన్‌తో కలిసి నేను అద్భుతమైన విజయాన్ని అందించా. కేవలం 27-28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన క్లిష్ట పరిస్థితుల్లో జట్టును గెలిపించాం. మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేసిన తర్వాత కూడా నన్ను ఏడాది పట్టు పక్కనపెట్టారు. ఆ సిరీస్ అనంతరం న్యూజిలాండ్ పర్యటనలో నాకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు. ఈ విషయం గురించి నేను అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగాను. నన్ను పక్కనపెట్టడానికి గల కారణం ఏంటని ప్రశ్నించాను. కిర్‌స్టెన్ నాకు రెండు కారణాలు చెప్పారు. కొన్ని విషయాలు నా చేతుల్లో లేవని చెప్పిన ఆయన.. తుది జట్టు ఎంపిక తుది నిర్ణయం కెప్టెన్‌దే అని వెల్లడించాడు. అప్పుడు ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడు. రెండో కారణంగా.. ఏడో స్థానంలో జట్టుకు ఒక బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కావాలని జట్టు భావిస్తుందని తెలిపాడు. నా సోదరుడు యూసఫ్ పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్. నేను బౌలింగ్ ఆల్‌రౌండర్. జట్టులో ఒకరికే స్థానం ఉందని వారు భావించారు. తుది జట్టు ఎంపికలో కెప్టెన్‌దే తుది నిర్ణయం. ఇక ధోనీ తీసుకున్న నిర్ణయం సరైనదా? కాదా? నేను చెప్పాలనుకోవడం లేదు.' అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.



## సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న వెంకటేష్-త్రివిక్రమ్ కలయికలో చిత్రానికి మొదటి అడుగు పడింది

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలయికలో చిత్రం కోసం తెలుగు సినీ అభిమాను లంతా ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తెలుగు సినిమా రంగంలో తమదైన ముద్ర వేసిన ఈ ఇద్దరు ప్రసిద్ధులు ఎట్టకేలకు కొత్త సినిమా కోసం చేతులు కలిపారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నేడు పూజా కార్యక్రమా లతో ప్రారంభించబడింది. దీంతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్మరణీ యంగా నిలిచే చిత్రానికి తొలి అడుగు పడింది. సినీ వర్గాలతో పాటు, ప్రేక్షకులలో కూడా వెంకటేష్–త్రివిక్రమ్ కలయికలో సినిమా పట్ల ఎంతో ఆసక్తి ఉంది. త్రివిక్రమ్ యొక్క ప్రత్యేకమైన కథా శైలి ద్వారా రూపుదిద్దుకున్న పాత్రలో వెంకటేష్ ను చూడటం ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందించనుంది. స్వచ్ఛమైన వినోదం, లోతైన భావోద్వేగాలతో నిండిన కుటుంబ కథా చిత్రాలను అందించడంలో త్రివిక్రమ్ పేరుగాంచారు. ఇప్పుడు త్రివిక్రమ్ మరో ఆకర్షణీయమైన, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే చిత్రాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు. సుప్రసిద్ధ హారిక & హాసిని క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుంది. ప్రముఖ నిర్మాత సురేష్ బాబు కెమెరా స్విచ్ ఆన్ చేయడం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమా నికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది అరుదైన, మాయాజాల కలయికలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఇప్పటికే ఆకాశాన్ని తాకుతున్నాయి. త్రివిక్రమ్ శైలి కథలో వెంకటేష్ ను వెండితెరపై చూడటానికి అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఉన్నారు.

## అంగరంగ వైభవంగా అతిరథమహారథుల సమక్షంలో భీమవరం టాకీస్ 15 చిత్రాలు ప్రారంభం

### –కిక్కిరిసిన సారధి స్టూడియోస్ –వెల్లువెత్తిన అభినందనలు

భీమవరం టాకీస్ పతాకంపై ఇప్పటికే 114 చిత్రాలను నిర్మించి ప్రముఖ నిర్మాత



తుమ్మలపల్లి రామసత్యనా రాయణ... ప్రపంచ సినిమా చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఒకేసారి 15 చిత్రాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ లోని సారధి స్టూడియోలో కిక్కిరిసిన సినీ అభిమానుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అతిర థమహారథులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మురళీమోహన్, రేలంగి నరసింహారావు, సుమన్, శ్రీకాంత్, జె.డి.చక్రవర్తి, తనికెళ్ళ భరణి, 30 ఇయర్స్ పృథ్వి, అజయ్ ఘోష్, సి.కళ్యాణ్, తమ్మారెడ్డి భరద్వాజ, తుమ్మల ప్రసన్నకుమార్, చదలవాడ శ్రీనివాసరావు, భరత్ భూషణ్, వల్లూరిపల్లి రమేష్ బాబు, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్, కె.ఎల్.స్టూడియో అధినేత కొంతం లక్ష్మణ్, గజల్ శ్రీనివాస్, చీకటి ప్రవీణ్, ఇమ్మడి రమేష్, వంశీ రామరాజు, కె.ధర్మారావు, శ్రీమతి గిడుగు కాంతి కృష్ణ తదితర దిగ్గజాలు హాజరై రామసత్యనారాయ ణను అభినందించారు.

**కొబ్బరికాయలు కొట్టుకున్న 15 చిత్రాల–దర్శకుల వివరాలు!**

1) జస్టిస్ ధర్మ (యండమూరి వీరేంద్రనాథ్)
2) నాగపంచమి (ఓం సాయిప్రకాష్)
3) నా పేరు పవన్ కల్యాణ్ (జె.కె.భారవి)
4) టాపర్ (ఉదయ్ భాస్కర్)
5) కె.పి.హెచ్.బి. కాలని (తల్లాడ సాయికృష్ణ)
6) పోలీస్ సింహం (సంగకుమార్)
7) అవంతిక– 2 (శ్రీరాజ్ బళ్ళా)
8) యండమూరి కథలు (రవి బసర)
9) బి.సి. –(బ్లాక్ కమాండో) (మోహన్ కాంత్)
10) హనీ కిడ్స్ (హర్ష)
11) సావాసం (ఏకరి సత్యనారాయణ)
12) డార్క్ స్టోరీస్ (కృష్ణ కార్తీక్)
13) మనల్ని ఎవడ్రా ఆపేది (బి.శ్రీనివాసరావు)
14) ది ఫైనల్ కాల్ (ప్రణయ్ రాజ్ వంగరి)
15) అవతారం (డా: సతీష్)

ఈ 15 చిత్రాలకు 15 కెమెరాలతో క్లాప్, స్విచ్చాన్, గౌరవ దర్శకత్వం చేయించడం విశేషం. తెలుగు సినిమాకు ప్రపంచ రికార్డు సాధించేలా ఒకేసారి 15 చిత్రాలు మొదలు పెట్టిన రామసత్యనారాయణను అతిధులంతా అభినందిం చారు. 2025, ఆగస్టు 15న కొబ్బరికాయలు కొట్టిన ఈ 15 చిత్రాలకు 2026 ఆగస్టు 15కి పూర్తి చేసి గుమ్మడికాయలు కొట్టేందుకు అన్ని సన్నాహాలు చేస్తున్నామని రామసత్యనారాయణ పేర్కొన్నారు. ఈ 15 చిత్రాలకు KLస్టూడియోను 25% డిస్కౌంట్ తో ఇస్తున్నందుకు కొంతంకు కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా పేరొందిన 9 సంస్థలు ఈ ప్రారంభో త్సవాన్ని వరల్డ్ రికార్డ్ బుక్స్ లో నమోదు చేశాయి. ఒకేరోజు మొదలై ప్రపంచ రికార్డ్స్ లో నమోదైన ఈ 15 చిత్రాలకు సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ అప్పాజీ పి.ఆర్.ఓ. కావడం విశేషం!!

## కూలీకి మిశ్రమ స్పందన..

రజినీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ కూలీ, భారీ అంచనాల మధ్య ఆగస్టు 14న రిలీజ్ కాగా, ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. క్రిటిక్స్, ఆడియన్స్ అభిప్రాయం ప్రకారం, 'లియో' కంటే కూడా వీక్ మూవీగా 'కూలీ' నిలిచింది. సినిమాకు సంబంధించిన కథ, స్క్రీన్‌ప్లే, ఎమోషనల్ కంటెంట్ లోపించడం వల్ల సినిమాలో లోకేశ్ మార్క్ కనిపించలేదని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 'కూలీ' చూసిన అనేక మంది అభిమానులు, నెటిజన్లు ఇది నిజంగానే లోకేశ్ కనగరాజే దర్శకత్వం వహించిన సినిమానా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వరుస హిట్లతో దూసుకెళ్లిన లోకేశ్‌కు, ఈ సినిమా మొదటి పెద్ద ఫ్లాప్ అయ్యిందని అనలిస్టులు పేర్కొంటున్నారు. కూలీ' విడుదలకు ముందు ప్రభాస్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు లోకేశ్ కనగరాజ్‌తో సినిమా చేయాలనే ఆసక్తి చూపించారు. ప్రభాస్‌తో 'ఖైదీ 2' తర్వాత సినిమా ఉ ంటుందని జోరుగా ప్రచారం జరిగింది. అలాగే, 'పెద్ది' తర్వాత రామ్ చరణ్ కూడా లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ లో ఓ సినిమా చేయనున్నట్టు– టాక్ వినిపించింది. కానీ 'కూలీ' ఫలితం వెలుగు చూడగానే ఈ ప్రాజెక్టులపై సస్పెన్స్ నెలకొంది. ఫామ్‌లో లేని దర్శకుడితో సినిమాలు చేసి రిస్క్ చేయకూడదనే ఆలోచనతో ఇద్దరూ వెనకడుగు వేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఫలితాలతో సంబంధం లేకుండా లోకేశ్ కనగరాజ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' ను త్వరలో సెట్స్ పైకి తీసుకెళ్లనున్నాడు. కార్తీ హీరోగా రూపొందే ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలున్నాయి. కానీ 'కూలీ' ఫలితంతో అది ఎలా రూపుదిద్దుకుంటుందో చూడాలి.




## ఆది కి ఆయన కథకి ఓ బిగ్ సెల్యూట్! - "ప్రతి మనిషీ నడమాడే కథ!"

ఆది తన నటనా ప్రయాణాన్ని 2006లో వచ్చిన ఒక వి చిత్రమ్ సినిమాతో మొదలుపె ట్టాడు. 2009లో తమిళంలో వచ్చిన ఈరమ్తో తీసుకొచ్చాడు.

స్కూల్ పిల్లాడిలా స్క్రిప్ట్ రీడింగ్స్‌లో



గుర్తింపు తెచ్చుకున్నారు. సరైనోడు, నిన్ను కోరి, రంగస్థలం, మృగం, మరగత నాణయం వంటి చిత్రాల్లో అద్భుతమైన నటనతో హీరో, విలన్ లేదా సపోర్టింగ్ పాత్ర ఏదైనా ఒకే స్థాయి నైపుణ్యంతో చేయగల వెర్సటైల్ నటుడిగా తన ముద్ర వేశాడు. "నిన్ను కోరి" లో ఆదిని నేను మొట్ట మొదట గమనించాను. ఆయన డిక్షన్, పాత్రకు తాను తెచ్చిన హుందా తనం నన్ను ఆకట్టుకున్నాయి.

మయసభ OTT ఫార్మాట్‌కి మారిన వెంటనే, లీడ్ పాత్రలలో నా మనసుకి తట్టిన మొదటి పేరు ఆది——ఏ సందేహం లేకుండా. స్క్రిప్ట్ పంపి, ఎనిమిది గంటల జూమ్ కాల్‌లో మొత్తం కథ నరేట్ చేసాను. రెండు లీడ్ పాత్రల్లో ఏదైనా చేయడానికి ఆయనను సిద్ధంగా ఉంచాను. చైతన్య రావును ఫైనల్ చేసిన తర్వాత, తాను MSR పాత్రకు సహజంగా ఉంటాడని భావించి, ఆదిని KKN పాత్ర చేయమని రిక్వెస్ట్ చేశాను.

అక్కడ నుంచి ఆదితో పని చేయడం ఒక ఆనందయాత్ర. KKN కారెక్టర్ ఎన్నో పరిమితులు, లేయర్స్ తో నిండిన ఛాలెంజింగ్ రోల్. నత్తి, ఆర్థిక పరిమితులతో పోరాడుతూ, అపరిమితమైన అపరిమైన లక్ష్యాలతో కూడిన పాత్ర. ప్రతి సమస్యని ఆవేశంతో కాకుండా ఆలోచనతో ఎదుర్కొనే నాయకత్వ లక్షణం ఉన్న పాత్ర. ఆది KKN పాత్రను ఒక మరాథాన్‌లా తీసుకున్నాడు——ఆ కాలపు రాజకీయ వాతావరణాన్ని గ్రహించి, తన బాడీ లాంగ్వేజ్‌ను దిద్దుకుంటూ, డైలాగ్‌లతోనే కాదు, మాటల మధ్య నిశ్శబ్దంతో కూడా ఎంతో లైఫ్ పాల్గొనడం, నత్తిని అతి జాగ్రత్తగా ప్రదర్శిస్తూ, ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ అపారమైన డెడికేషన్ తో ఒక రియల్ లైఫ్ లెజెండ్‌తో పోల్చుకునే KKN పాత్రను అప్రోచ్ చేశారు. ఆదిలో ఎప్పుడూ కనిపించే ఆ చిరునవ్వు, అమాయకపు కళ్లు, చైతన్య రావుతో తనకు నిజ జీవితంలో ఉన్న స్నేహం ఈ షోకు గొప్ప ఆస్తిగా మారింది. అతను ఇంప్రూవైజ్ చేసిన చిన్న చిన్న హావభావాలు షోలో అనేక అద్భుతమైన మోమెంట్స్‌ను సృష్టించాయి. ఎన్నో ఉదాహరణలనుంచి ఈ రెండూ పంచుకుంటున్నాను:

1. మూడో ఎపిసోడ్‌లో బస్సులో MSR చేతిని చాచి పలకరించే ముందు తన రక్తమయమైన చేతిని చూసే దృశ్యం——ఒక శక్తివంతమైన ట్రైలర్ షాట్‌కి మారింది.
2. నామినేషన్ పేపర్లను తీసుకుంటున్నప్పుడు CBRకు బదులివ్వడంలో, అతని స్టైల్లోనే సమాధానం ముగించే విధంగా డైలాగ్ ఎక్స్టెండ్ చెయ్యడం——ఆ హీరోయిక్ మోమెంట్‌ని ఇంకో ఎత్తుకు తీసుకెళ్ళింది.

ఈ సిరీస్‌కి వచ్చిన విమర్శకుల ప్రశంసలు, దేశవ్యాప్త గుర్తింపు ఆయన కెరీర్ ని ఇంకా ఉన్నత స్థానాలకు తీసుకు వెళుతుందని, వెళ్ళాలని ఆశిస్తున్నాను. తను ఈ రోజు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత అంబీషస్ పొలిటికల్ డ్రామాకి ముఖచిత్రం. ఈ దీర్ఘ ప్రయాణం——మంచి స్క్రిప్ట్ కోసం ఎదురు చూపులు, సగం మట్టికట్టిన స్క్రిప్ట్‌లను తిరస్కరించిన క్రమశిక్షణ——ప్రతి అడుగు విలువైనదని నిరూపించాయి.

## శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా

'అభయ్ చరణ్ ఫౌండేషన్' మరియు 'శ్రీజీ ఎంటర్‌టైన్‌మెంట్' సంయుక్తంగా ఒక చారిత్రక మహాకావ్యాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక టైటిల్‌ను తాజాగా అనౌన్స్ చేశారు. "శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా" పేరుతో అనిల్ వ్యాస్ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుండగా, కథ, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం ముకుంద్ పాండే వహిస్తున్నారు.
ISKCON – ఢిల్లీకి చెందిన సీనియర్ ప్రీచర్ 'జితామిత్ర ప్రభు శ్రీ' ఆశీస్సులతో ఈ నవ్య కావ్యం రూపొందుతోంది. ఇది 11–12వ శతాబ్దాల నాటి 'మహోబా' సాంస్కృతిక వైభవాన్ని, అలాగే భగవాన్ శ్రీ కృష్ణుడి దివ్యత్వాన్ని, ధీరత్వాన్ని, ఆధ్యాత్మిక ప్రభావాన్ని చుపించాబోతుంది. చలన చిత్ర పరిశ్రమలో తొలిసారిగా శ్రీ కృష్ణుడిని ఒక యుద్ధవీరుడి పాత్రలో చూపించబోయే సినిమా ఇది.
'శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా' ఒక పాన్–వరల్డ్ ప్రాజెక్ట్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతోంది. ప్రపంచస్థాయి టెక్నీషియన్లతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మికతను కలగలుపుతుంది. ఈ ప్రకటనలో టైటిల్, నిర్మాణ సంస్థలు, మరియు క్రియేటివ్ టీమ్ వివరాలు వెల్లడించారు. నటీనటులు, సాంకేతిక బృందం మరియు ఇతర వివరాలు త్వరలో ప్రకటించబడతాయి.

శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా వివరాలు
నిర్మాణ సంస్థలు: అభయ్ చరణ్ ఫౌండేషన్ & శ్రీజీ ఎంటర్‌టైన్‌మెంట్
నిర్మాణ నిర్వహణ: అనిల్ వ్యాస్
కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ముకుంద్ పాండే
ఆశీస్సులు: జితామిత్ర ప్రభు శ్రీ (ISKCON – ఢిల్లీ)
సినిమా నేపథ్యం: 11–12వ శతాబ్దాల నాటి మహోబా సాంస్కృతిక వైభవం మరియు శ్రీ కృష్ణుడి పాత్ర.

## రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (BVC) బ్యానర్లపై రామచంద్ర వట్టికూటి తెరకెక్కిస్తున్న 'మటన్ సూప్' టైటిల్ పోస్టర్‌ను విడుదల చేసిన ప్రముఖ నిర్మాత కె.ఎస్.రామారావు

రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (BVC) బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కి స్తోన్న చిత్రం 'మటన్ సూప్'. 'విట్‌నెస్ ది రియల్ క్రైమ్' ట్యాగ్ లైన్. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), అరుణ్ చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల నిర్మాతలుగా రానున్న ఈ నూతన చిత్రానికి సంబంధించిన టైటిల్




పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత కె.ఎస్.రామారావు విడుదల చేశారు.
ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్ట్ 15న ఈ నూతన సినిమాకు సంబంధించిన టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నిర్మాత కె.ఎస్.రామారావు మాట్లాడుతూ.. 'పర్వతనేని రాంబాబు సారథ్యంలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (BVC) బ్యానర్లపై రామచంద్ర వట్టికూటి దర్వకత్వంలో రాబోతోన్న చిత్రం 'మటన్ సూప్'. టైటిల్ పోస్టర్ బాగుంది. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్. సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటు న్నాను' అని అన్నారు.
చిత్ర నిర్మాత మల్లిఖార్జున ఎలికా (గోపాల్) మాట్లాడుతూ.. 'మా 'మటన్ సూప్' టైటిల్ పోస్టర్‌ను విడుదల చేసిన లెజెండరీ ప్రొడ్యూసర్ కె.ఎస్.రామారావు గారికి ధన్యవాదాలు. మా టీం అందరికీ ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు. త్వరలోనే మేం ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాం. మంచి చిత్రంతో రాబోతోన్న మా అందరినీ ఆడియెన్స్ ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.
హీరో రమణ్ మాట్లాడుతూ.. 'నా ఫ్రెండ్ రామచంద్ర మంచి కథతో 'మటన్ సూప్' తెరకెక్కిస్తున్నారు. మా టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్ అద్భుతంగా వచ్చింది. మా కోసం వచ్చి సపోర్ట్ చేసిన నిర్మాత కె.ఎస్.రామారావు గారికి థాంక్స్. సినిమా అద్భుతంగా వస్తోంది. పగలు రాత్రి అన్న తేడా లేకుండా మేం అంతా కష్టపడుతున్నాం. మేం తీస్తున్న ఈ మంచి చిత్రాన్ని అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.
చిత్ర దర్శకుడు రామచంద్ర వట్టికూటి మాట్లాడుతూ.. 'రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (BVC) బ్యానర్లపై పర్వతనేని రాంబాబు గారి సారథ్యంలో నేను తెరకెక్కిస్తున్న చిత్రం 'మటన సూప్'. మా మూవీ టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేసిన నిర్మాత కేఎస్ రామారావు గారికి ధన్యవాదాలు' అని అన్నారు.నిర్మాత రామకృష్ణ సనపల మాట్లాడుతూ 'రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా చేసుకుని మటన్ సూప్ సినిమాను రూపొందించాం. త్వరలోనే విడుదల చేసేలా సన్నాహాలు చేస్తున్నాం. మా సినిమా టైటిల్ పోస్టర్ విడుదల చేసిన నిర్మాత కె.ఎస్.రామారావుగారికి ధన్యవ ాదాలు' అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు, నిర్మాత అరుణ్ చంద్ర వట్టికూటి, లైన్ ప్రొడ్యూసర్ కొమ్మా రామ కృష్ణ, ఎడిటర్ లోకేష్ కదలి, నటుడు గోవింద్ రాజ్ నీరుడి తదితరులు పాల్గొని కె.ఎస్.రామ ారావుగారికి ధన్యవాదాలు తెలియజేశారు.



## మాహిష్మతి ప్రొడక్షన్స్ బ్యానర్ పై తోట రామకృష్ణ దర్శకనిర్మాతగా రూపొందిస్తున్న చిత్రం ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు

### యువతను ఆకట్టుకునేలా ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు కథ

పార్వతి దేవదాసుల ప్రేమ కథకు ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈసారి ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు టైటిల్ తో ఓ విభిన్నమైన చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మాహిష్మతి ప్రొడక్షన్స్ బ్యానర్ పై తోట రామకృష్ణ దర్శక నిర్మాత గా ఈ చిత్రాన్ని తెరకె క్కిస్తున్నారు. సిద్దార్థ్ మీనన్, దిలీప్ హీరోలుగా రాశి సింగ్ హీరోయిన్ గా నటించారు. రఘు బాబు, కశి రెడ్డి రాజ్ కుమార్, వీర శంకర్, గౌతం రాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత ఇతర కీలక పాత్రలు పోషించారు.
రీసెంట్ గా ఈ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదొక కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ట్రయాంగిల్ లవ్ స్టోరీ. యువతను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు దర్శకని ర్మాత తోట రామకృష్ణ తెలియజేశారు. సంగీత దర్శకుడు మోహిత్ రహమానియాక్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఆస్కార్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ తో పాటు సుద్దాల అశోక్ తేజ, భాస్కరభట్ల ఆకట్టుకునే సాహిత్యం అందించారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756